వరంగల్ ప్రభాత వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 19, జులై, 2023 16 పేజీలు



## రైతును రాజుగా మార్చిన ఘనత సీఎం కేసిఆర్‌దే



16లో.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

# కార్మికుల సమ్మెతో పడకేసిన పారిశుద్ధ్యం

- కుప్పలుగా చెత్త, దుర్గంధంలో మురికి కాలువలు
- పల్లెలలో విజృంభిస్తున్న విష జ్వరాలు
- గ్రామాలలో సర్పంచ్‌ల అవస్థలు
- పెద్ద ఎత్తున కార్మికుల నిరసనలు.. ర్యాలీలు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:
గ్రామాలలో పేరుకుపోయిన చెత్తను మురికి కాలువలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే గ్రామపంచాయితీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మెబాట పట్టారు. ప్రతి ఇంటిలో నిల్వ ఉంచిన చెత్తను తొలగిస్తూ, ప్రతి ఇంటికి మంచినీరును అందిస్తూ, ప్రతి విద్యుత్ స్థంభానికి వీధిదీపాలు వెలిగించి గ్రామాన్ని వెలుగులు నింపి గ్రామానికి కవచంగా నిలిచారు.

2లో..



# ఎడతెరిపి లేకుండా వర్షం పొంగి పొర్లుతున్న పెద్దవాగు

మహాముత్తారం, ప్రభాతవార్త
మహాముత్తారం మండలంలో సోమవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి, దీంతో మండలంలోని వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మహాముత్తారం మండలంలోని కేశవపూర్ -పెగడపల్లి మధ్య గల పెద్దవాగు భారీ వర్షానికి మంగళవారం ఉప్పొంగి పొర్లింది. దీంతో జనజీవనం అతలాకుతలం అయ్యింది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



2లో..

16లో.. అతలాకుతలం అవుతున్న జనజీవనం

## తండాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

కురవి, ప్రభాతవార్త :
తండాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దతండా నుండి మాన్యతండా వరకు రూ.1కోటి 35లక్షల వ్యయంతో బీటిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పాలకులు ఎవరు చేయని విధంగా సిఎం కేసీఆర్ తండాలను గ్రామపంచాయతీలుగా చేసి నిధులు వెచ్చించి అభివృద్ధిపథంలో నడిచే విధంగా కృషిచేస్తున్నారన్నారు.



2లో..

## స్వచ్ఛ ఓటరు జాబితా లక్ష్యంగా పనిచేయాలి



జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి 2లో..

ములుగు, ప్రభాతవార్త:
ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీఓ అంకిత్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వైవి గణేష్తతో కలిసి సంబంధిత అధికారులతో స్వచ్ఛ ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్షించారు.

## ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు మల్యాలలో నిరసన సెగ



3లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త: రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారంటూ మంగళవారం మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన వేల్పుల శేఖర్‌యాదవ్ ఎమ్మెల్యే సమావేశాన్ని అడ్డుకున్నాడు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడిన విడియోను తన ఫోన్‌లో ఒపెన్‌చేసి చూపిస్తూ ఆయన మాటలను బిఆర్‌ఎస్ నాయకులు వక్రీకరించి అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు.

# కార్మికుల సమ్మెతో పడకేసిన పారిశుద్ధ్యం

(మొదటి పేజీ తరువాయి..)

అటువంటి గ్రామపంచాయతీ కార్మికులు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ కనీస వేతనం అందించాలని, అనారోగ్య పరిస్థితుల్లో కార్పోరేట్ వైద్యం అంది ంచాలని, ప్రమాద బీమా కల్పించాలనే డిమాండ్లతో 13రోజులుగా గ్రామపంచాయితీ కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నారు. మురికి కాలువలు వ్యర్థ పదార్థాలతో నిండి దుర్గంధమయంగా మారింది. ప్రతి ఇంటికి మంచినీరు అందక గ్రామ ప్రజలు పాట్లు పడుతున్నారు. కొన్ని వీధులలో వీధిలైట్లు వెలగక చీకట్లో ప్రజలు బిక్కుబిక్కుమంటూ ఆందోళనతో బ్రతుకుతున్నారు. రోజు రోజుకు గ్రామాలలో పరిస్థితి అధ్వాన్నంగా మారుతూ పారిశుద్ధ్యంతో పడకేసింది. అసలే వానాకాలం అందులోను గ్రామాలు అపరిశుభ్రంగా మారడంతో ఈగలు, దోమలు విపరీతంగా పుట్టుకొచ్చాయి. సీజనల్ వ్యాధులు తలెత్తకుండా వీధుల గుండా మురికి కాలువలలో బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడంతో పల్లెల్లో అంటువ్యాధులు, విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. ఆస్పత్రి పాలవుతూ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. పంచాయితీ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని చెబుతున్నప్పటికి ప్రజలు ఆశించిన మేర పారిశుధ్య పనులు జరగడం లేదని పలువురు గ్రామస్థులు వార్డ్ సభ్యులను, గ్రామ సర్పంచ్‌లను నిలదీస్తున్నారు. చేసేదేమీ లేక కొన్ని గ్రామాలలో సర్పంచులే ట్రాక్టర్ డ్రైవర్లుగా మారి చెత్తా చెదారం తొలగిస్తున్నారు. అక్కడక్కడ ప్రైవేట్ కార్మికులతో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ కార్మికుల వద్దకు సమ్మెలో ఉన్న గ్రామపంచాయితీ కార్మికులు వెళ్లి తమ బాధను వివరించి మా న్యాయమైన సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరడంతో వారు పనులు మానేశారు. పేరుకుపోయిన చెత్తను, నిండిపోయిన కాలువలను శుద్ధి చేయడం కోసంనియమించిన తాత్కాలిక కూలీలు రాకపోవడంతో గ్రామాలలో సర్పంచ్‌ల పరిస్థితి అస్తవ్యస్థంగా ఉంది. కరోనాలాంటి విపత్కర పరిస్థితుల్లో గ్రామపంచాయితీ కార్మికులు తమ ప్రాణాలను సైతం అడ్డుపెట్టి గ్రామాలలో పేరుకుపోయిన చెత్తను, మురికిని తొలగిస్తూ ప్రజలకు సేవలందించారు. అటువంటి పరిస్థితుల్లో అండగా ఉన్న గ్రామపంచాయితీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం ఇవ్వాలని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య సమస్యలు ప్రజా ప్రతినిధులు, అధికారులకు తలనొప్పిగా మారింది. వెంటనే ప్రభుత్వం స్పందించి పారిశుధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే గ్రామాలు కంపు కొట్టే పరిస్థితి ఖాయమని పలువురు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పొంగి పొర్లుతున్న పెద్దవాగు

(మొదటి పేజీ తరువాయి..)

మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, కావున ప్రజలు, ప్రయాణీకులు, మత్స్యకారులు, రైతులు తదితరులు అందరూ జాగ్రత్తగా ఉండాలని, శిథిలావస్థకు చేరిన ఇండ్లలో, భవనాలలో ఎవరూ కూడా ఉండవద్దని అన్నారు. మండలంలో ఇలాగే వర్షాలు కురిస్తే వాగులు, వంకలు ఉప్పొంగి రవాణా కూడా స్థంభించి పోయి జనజీవనం నిలకడగా ఉండే పరిస్థితి ఉంది. దీంతో నిత్యావసర సరుకులు ముందస్తుగా నిలువ ఉంచుకునేలా కొంతమంది ప్రజలు చూసుకుంటున్నారు.

## తండాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి..)

బిఆర్ఎస్‌పార్టీ రైతుపార్టీ అని దేశంలో ఎక్కడ లేనివిధంగా రైతుసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో సంక్షేమ పథకాలే మళ్లీ అధికారంలోకి వచ్చేల చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్‌చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, సర్పంచ్ గుగులోతు వనజా‌శ్రీరాంనాయక్, జెడ్పీటిసి బండి వెంకట్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శ్రీరాంనాయక్, కొమ్మినేని రవీందర్, హనుమ, కిషన్‌నాయక్, మాన్యు, బొడ శ్రీను, జీవన్, కోబల్‌నాయక్, మంగిలాల్, హరిరం, రమేష్, మోహన్, సుందర్‌నాయక్, వెంకట్‌గౌడ్, భరత్ పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఓటరు జాబితా లక్ష్యంగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన సమావేశంలో స్వచ్ఛ ఓటరు జాబితా రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించారని, ఓటర్ల జనాభా నిష్పత్తి, పురుష, స్త్రీ ఓటర్ల నిష్పత్తి పోలింగ్ కేంద్రాల వారీగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ తహసిల్దారులకు సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగాతఈ పరిశీలించి పరిష్కరించాలని, తిరస్కరంచే దరఖాస్తులకు, ఆమోదించిన దరఖాస్తులకు గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాలో ఉండి మరణించిన వారి పేర్లను ఫామ్-7తో తొలగించాలని, గ్రామపంచాయతీలు జారీ చేసిన మరణ ధృవీకరణ పత్రం ఆధారంగా జాబితా నుంచి పేర్లు తొలగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఇంటింటి సర్వే పూర్తిచేసి, సదరు వివరాలను బిఎల్ఓ యాప్‌లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. 6 ఓట్ల కంటే అధికంగా ఒక ఇంటిలో ఓటర్లు ఉంటే ఆ ఇంటి నెంబర్‌కు ఎన్నికల నిమిత్తం సబ్ నెంబర్లు ఇచ్చి ఓటర్లుగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛ ఓటరు జాబితా తయారు చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని, భారత ఎన్నికల కమిషన్ నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. జిల్లాలో ఒక ఇంట్లో 6 ఓట్ల కంటే అధికంగా ఉన్న క్యాటగిరిలో ఉన్నారని, వీరి దగ్గర నుంచి ఫారం 8 తీసుకొని ఆ ఇంటి నెంబర్, సబ్ నెంబర్లను సృష్టించి నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంటింటి సర్వే పనులు, ఓటరు జాబితా సవరణ, ఓటర్ల తొలగింపు, నూతన ఓటర్ల నమోదు జూలై 19 నాటికి పూర్తి చేయాలని అన్నారు. 20న అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ప్రతి దరఖాస్తు యొక్క ఫైల్ అందుబాటులో ఉండాలని, ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ పకడ్బందీగా స్వచ్ఛ ఓటరు జాబితా రూపకల్పన దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ కార్యాలయ ఏఓ విజయ భాస్కర్, తహసిల్దార్లు, డిప్యూటేషన్ తహసిల్దార్లు, సూపర్వైజర్లు, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## టోల్‌ఫ్రీ నెంబర్లను సద్వినియోగం చేసుకోండి

బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా

కేయూ సిప్టిర్ బెడ్, ధర్మసాగర్ నీటి శుద్దీకరణ కేంద్ర సందర్శన

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ మహానగరంలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్న ప్రస్తుత తరుణంలో నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్కర పరిస్థితులు ఏర్పడితే టోల్ ఫ్రీనెంబర్ 18004251980, మొబైల్ నెంబర్ 9701999645, వాట్సాప్ నెంబర్ 7997100300లలో సంప్రదించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా ప్రజలను కోరారు. సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తులను ఎదుర్కోవడానికి ముందస్తుగా బల్దియా ప్రధాన కార్యాలయంలో 24/7 సేవలు అందించాలని కంట్రోల్ రూమ్‌ను ఇప్పటికే ఏర్పాటు చేసి 3 షిప్టులలో విధులు నిర్వహించేలా సిబ్బంది నియమించడం జరిగిందని ప్రజలకు ఎలాంటి విపత్కర పరిస్థితి టోల్ ఫ్రీనెంబర్లను సంప్రదించాలన్నారు. బల్దియా వ్యాప్తంగా ఇప్పటికే శిథిలావస్తలో ఉన్న భవనాలను టౌన్ ప్లానింగ్ సిబ్బంది గుర్తించడం జరిగిందని, సిబ్బంది దృష్టికి రాని శిథిల భవనాలు ఏమైనా ఉంటే అట్టి సమాచారాన్ని పైన సూచించిన నెంబర్లకు అందజేసి సహకరించాన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా 49వ డివిజన్ పరిధి రెవిన్యూ కాలనీలో గల జంక్షన్‌లో పర్యటించి అక్కడ నిర్మించాల్సిన రోడ్డు డ్రైన్ ప్రాంతాన్ని



పరిశీలించిన కమీషనర్ టౌన్ ప్లానింగ్ వారు మార్కింగ్ ఇచ్చిన వెంటనే పనులను ప్రారంభించాలని డీఈకి సూచించారు. కాకతీయ ఫిల్టర్‌బెడ్(కేయూసి)లో క్షేత్ర స్థాయిలో పరిశీలించి నీటి సరఫరా తీరును పరిశీలించిన కమీషనర్ మోటర్‌ల పనితీరు గురించి ఏజన్సీ నిర్వాహకులతో మాట్లాడి నీటి సరఫరాలో ఏర్పడుతున్న అవాంతరాలకు గల కారణాలను అడగగా వారు మాట్లాడుతూ మోటర్‌లు దెబ్బతిన్నప్పుడు వాటిని బాగు చేయించే క్రమంలో జాప్యం వల్ల నీటి సరఫరా నిలిచిపోయిందని తెలుపగా స్పందించిన కమీషనర్ ప్రత్యామ్నాయ మోటర్‌లు సిద్ధంగా ఉంచుకోవాలని, యంత్రాల పని, నిర్వాహణతీరు గురించి బల్దియా వ్యాప్తంగా ఉన్న ఫిల్టర్ బెడ్‌లలో పనిచేస్తున్న ఆపరేటర్‌లకు శిక్షణ ఇవ్వాలని, ఈఈను ఆదేశించారు. ధర్మసాగర్‌లోని నీటి శుద్దీకరణ కేంద్రాన్ని సందర్శించి నిర్వహిస్తున్న రిజిష్టర్‌లకు కమీషనర్ పరిశీలించారు. అనంతరం ధర్మసాగర్ చెరువు వద్దకు చేరుకొని రిజర్వాయర్‌లకు నీరు ఏయే ప్రాంతాల నుండి చేరుతుందని ఈఈను అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో సిఎంహెచ్‌వో డా.రాజేష్, ఈఈలు బిఎల్ శ్రీనివాసరావు, సంజయ్‌కుమార్, డీఈలు సంతోష్‌బాబు, రవికుమార్, ఏఈలు అజ్మీర శ్రీకాంత్, సరిత, రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో నాలాలను పరిశీలించిన మేయర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

నగరంలో వర్షాలు విస్తృతంగా కురుస్తున్న నేపథ్యంలో ముంపు ప్రాంతాలలోని నాలాల స్థితి గతులను తెలుసుకోవడానికి నగర మేయర్ గుండు సుధారాణి మంగళవారం పలు డివిజన్‌లలో అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బల్దియా పరిధిలోని 11వ డివిజన్‌లోని పోతననగర్ నాలాతో పాటు 22వ డివిజన్ కొత్తవాడ ప్రాంతంలోని ఉప్పరోనిగడ్డప్రాంతంలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు భారగా కురిసే అవకాశం ఉన్న ప్రస్తుత తరుణంలో నాలాలు నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు డిసిల్టింగ్ ప్రక్రియ చేపట్టాలని తద్వారా నీరు సాఫీగా వెళ్లిపోయే అవకాశం ఉంటుందని ప్రస్తుతం సమయంలో శానిటేషన్ సంబంధజత అంశాల్లో నిర్లక్ష్యం వహించకూడదని మేయర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ బస్వరాజుకుమారస్వామి, సిఎంహెచ్‌వో డా.రాజేష్, ఈఈ రాజయ్య, డీఈ రవికుమార్, ఏఈ రాగి శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వాంకుడోతుతండాలో అందని త్రీఫేజ్ విద్యుత్ సరఫరా

చెన్నారావుపేట, జులై 18, ప్రభాతవార్త

మండలంలోని చెరువు కొమ్ముతండా గ్రామశివారు, వాంకుడోతు తండాలో నేటికి త్రీఫేజ్ విద్యుత్ సరఫరా అందడం లేదని స్థానిక రైతులు పేర్కొంటున్నారు. తండా మీదుగా విద్యుత్ లైన్ ఉన్నప్పటికి త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేయడం లేదన్నారు. వ్యవసాయ రంగానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తుంటే తమకు మాత్రం అందని ద్రాక్షగానే మారిందంటున్నారు. ప్రస్తుతం ఖరీఫ్‌పనులు మొదలైనందున విద్యుత్ సరఫరా ఎంతో అవసరం అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తండాలో వ్యవసాయ బావులకు త్రీఫేజ్ విద్యుత్ సరఫరా జరిగేలా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## బోజర్వులో వరి నారు ధ్వంసం

చెన్నారావుపేట, జులై 18, ప్రభాతవార్త

వరి నారు మడి ధ్వంసమైన సంఘటన మండలంలోని బోజర్వు గ్రామంలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రాజోజు వెంకటాద్రి అనే రైతు తన రెండు ఎకరాల పొలంలో నాటు వేసేందుకు వరినారు పోశాడన్నారు. మరికొద్ది రోజుల్లో నాట్లు వేసేందుకు సిద్ధమవుతుండగా మంగళవారం ఉదయం పొలం వద్దకు వెళ్లిన రైతు నారు మడిని చూసి ఆశ్చర్యపోయాడన్నారు. నారు పచ్చగా ఏపుగా ఎదగాల్సి ఉండగా ఎరుపెక్కి వాడిపోయిందంటున్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వరి నారుపై గడ్డి మంది పిచికారి చేశారన్నారు. దీని మూలంగానే నారు పాడై పోయిందన్నారు. ఈ ఘటనకు పాల్పడింది ఏవరనేది తేలాల్సి ఉందన్నారు.

## ఖానాపురంలో నులిపురుగుల నివారణ కార్యక్రమం

ఖానాపురం, జులై 18, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా టాస్క్ ఫోర్సు మీటింగ్ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఈ నెల 20వ తేదిన మండలంలోని అన్ని అంగన్వాడీ స్కూల్స్, హాస్టల్స్‌లలో 1-19 సంవత్సరాల లోపు పిల్ల అందరికి నులి పురుగుల నివారణ కొరకై గోళీల పంపిణి చేశారు. ఎవరైన అనారోగ్య కారణాల వలన గోళీలు వేసుకోని పిల్లలు ఉంటే వారికి 27వ తేదిన మళ్ళీ వేస్తారు. దీనికి అందరు సహకరించాలని కోరడం జరిగింఛ. ఈ కార్యరకమంలో ఎంపిపి ప్రకాష్‌రావు, ఎంపిడివో సుమన, సుమారి, డా.భూపేష్, హెచ్ఎస్ యకస్వామి, దేవిక, ఎంపివో రవి, విద్యాశాఖ నుండి శశి, హెచ్‌ఏ రాంప్రసాద్‌రెడ్డి, పీఆర్ఏఈ మోహన్‌రావు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి, జులై 18, ప్రభాతవార్త

రాయపర్తి మండలానికి నూతనంగా విధులు నిర్వర్తించడానికి వచ్చిన ఎస్ఐ డి.విజయ్‌కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాయపర్తి మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, పిఎసిఎస్ డైరెక్టర్లు కుంట రమేష్, ఒరుగంటి వెంకన్న, మండల యూత్ అధ్యక్షులు ఎండి.మహమూద్, గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ రమేష్, రాదారపు రాజ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో విఆర్ఏ మృతి



**గూడూరు, జూలై 18, ప్రభాతవార్త**

గూడూరు రెవెన్యూ గ్రామ పరిధిలో విఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన కొత్తూరు లక్ష్మి (45) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. గత 20 సంవత్సరాలుగా విఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మి ఇటీవల హఠాత్తుగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న క్రమంలో మంగళవారం పరిస్థితి విశమించి మృతి చెందింది. కాగా తహసిల్దార్ అశోక్‌కుమార్ లక్ష్మి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అంత్యక్రియల కొరకు ప్రభుత్వ సత్వర సాయం కింద రూ.10 వేలను లక్ష్మి కుమారుడికి అందజేసారు. అదే విధంగా వి ఆర్ఎల జెఏసి జిల్లా కో కన్వీనర్ దారావత్ జుంసీలాల్‌తో పాటు మండల జెఏసి చైర్మన్ పడిగె శ్రీను, కోకన్వీనర్ కొచ్చర్ల రాము లక్ష్మి మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

# గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి



**నర్సంపేట, జులై 18, ప్రభాతవార్త**

గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నర్సంపేట డిపో ఇన్చార్జ్ రవీందర్‌కి వినతిపత్రం అందించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తామంటూ కలలు గంటున్న ముఖ్యమంత్రి ముందుగా గ్రామాలకు బస్సు సౌకర్యాం కల్పించాలని ఆయన ఏదేవా చేశారు. విద్యార్థులు పై చదువు కోసం పట్టణానికి రావడానికి గ్రామాలలో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. రోజు కూలికి వెళ్తే జీవనం గడపలేని కుటుంబాలు గ్రామలలో ఉన్నాయని అలాంటి కుటుంబాలు రోజువారి చార్జీలు పెట్టుకొని పట్టణానికి వచ్చి ఏ విధంగా చదువుకోవాలో ఈ రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలన్నారు. ముఖ్యంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు బస్సు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. గతంలో బస్సు సౌకర్యాలు ఉన్నటువంటి సర్వీసులను కొత్తూరు, రంగాపూర్, దబ్బీర్‌పేట, కిర్యతండా, చంద్రాయపల్లె గ్రామలకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. విద్యాసంస్థలు ప్రారంభమై నెల రోజులు గడిచినప్పటికీ గ్రామాల్లోకి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు కళాశాలకు రానటువంటి పరిస్థితి ఉందన్నారు. ఈ బస్సు సౌకర్యాలు లేక పేద విద్యార్థులు చదువుకు దూరం అయ్యే పరిస్థితి నెకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నర్సంపేట డిఎడ స్పందించి గతంలో ఉన్నటువంటి బస్ సర్వీసులను మళ్లీ పునరుద్ధరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్, నాయకులు రాకేష్, కిరణ్, పాల్గొన్నారు.

# గౌస్‌పల్లె వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

### నలుగురు తీవ్ర గాయాలు

### ఒకరి పరిస్థితి విషమం

**ములుగు, జూలై 18, ప్రభాతవార్త :**

ప్రమాదవశాత్తు రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని నలుగురు తీవ్ర గాయాలపాలైన సంఘటన ములుగు మండలంలోని మల్లంపల్లి - మహ్మద్ గౌస్ పల్లె గ్రామాల మధ్య ఉన్న పెట్రోల్ బంక్ వద్ద మంగళవారం సాయంత్రం జరిగింది. ఈ సంఘటనలో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. వివరాలలోకి వెళితే ములుగు



నుండి హన మ్కొండ వైపు ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా, హన్మకొండ వైపు నుండి ములుగు వైపు ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు వస్తున్నారు. కురుస్తున్న వర్షానికి సరిగా కనపడకపోవడం సాయంకాలం సమయం కావడంతో వాహనాలకు కనిపించక రెండు ఎదురెదురుగా వచ్చి ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. గాయపడిన వారిని అంబులెన్స్‌లో వరంగల్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. కాగా ఆత్మకూరుకు చెందిన పవన్ అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# నేరాలు-దారుణాలు

## కుప్ప కూలిన పెంకుటిల్లు

### ముగ్గురికి గాయాలు



**గూడూరు, జూలై 18, ప్రభాతవార్త**

వర్షానికి పెంకుటిల్లు (పాక) కుప్ప కూలిన సంఘటన మండలంలోని బ్రాహ్మణపల్లి శివారు ఇప్పలతండాలో మంగళవారం జరిగింది. తండావాసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఇప్పలతండాలో బాదావత్ రాజుకు చెందిన పెంకుటిల్లు మంగళవారం ఉదయం హఠాత్తుగా కుప్పకూలింది. ఆ సమయంలో ఇంట్లోనే ఉన్న రాజుతో పాటు అతని భార్య, కొడుకుకు కూడా గాయాలైనట్లు తండావాసులు తెలిపారు. సోమవారం రాత్రి కురిసిన వర్షం కారణంగానే మట్టి తడకలతో ఉన్న పెంకుటిల్లు (పాక) కూలిపోయిందని తెలిపారు. గాయపడిన వారిని తొలుత గూడూరు ఆసుప త్రికి తరలించగా అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కొరకు రాజును అతని భార్యను మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తండావాసులు తెలిపారు. ఇదిలా ఉండగా పాక కూలిన విశయాన్ని తెలుసుకున్న పంచాయతి కార్యదర్శి రమేష్ సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు.

## తెలంగాణ భవిష్యత్తుకు రాజకీయ ప్రత్యామ్నాయం బహుజన రాజ్యమే




**నర్సంపేట, జులై 18, ప్రభాతవార్త**

తెలంగాణ సమాజంలో 93 శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ, అగ్రకుల పేదలతో కూడిన బహుజన తెలంగాణ కోసం, బహుజన రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకుడు గోనె కుమారస్వామి, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం బహుజన లెఫ్ట్ ఫ్రంట్(బిఎల్ఎఫ్) నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గ సమావేశం నియోజకవర్గ నాయకుడు కేశెట్టి సదానందం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆరు దశాబ్ధాలుగా బహుజన శ్రామిక వర్గ బిడ్డల బలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణలో 5 శాతం ఉన్న ఆధిపత్య కులాల యాజమాన్యంలో రాజకీయ పార్టీ బిఆర్ఎస్ ప్రభుత్వం పాలిస్తున్నదన్నారు. మరోవైపు గత సామాజిక రుగ్మతలకు కారణమైన కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగిస్తున్నాదని విమర్శించారు.

**బిఎల్ఎఫ్ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్‌గా వంగాల రాగసుధ, కో కన్వీనర్‌గా కొత్తకొండ రాజమౌళి..**

బహుజన లెఫ్ట్ ఫ్రంట్(బిఎల్ఎఫ్) నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్‌గా వంగాల రాగసుధ, కో కన్వీనర్‌గా కొత్తకొండ రాజమౌళిలు డివిజన్ కమిటీ సభ్యులుగా కలకోట్ల యాదగిరి, జన్ను రమేష్, మార్త నాగరాజు, మహమ్మద్ అలీ సాబ్, గాజుల వెంకటయ్య, పద్మ, హరిబాబు, సింగతి కిరణ్, నాగేల్లి భాస్కర్, గణిపాక బిందు, ఎండీ మాషుక్, అశోక్, కుక్కల యాకయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సమావేశంలో బిఎల్ఎఫ్ జిల్లా నాయకులు కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజా సాహెబ్, రమేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తాడ్వాయి మండలంలో పర్యటించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

-తహసిల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

-జలగలం బ్రిడ్డి వరద కోతకు గురికాకుండా అప్రమత్తతో ఉండాలని ఎన్‌హెచ్‌ఈఈకి ఆదేశాలు



**తాడ్వాయి ప్రభాతవార్త:**

ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తాడ్వాయి తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసారు. మండల పరిధిలో నమోదైన ఓటరు జాబితాను, ఎలక్షన్ సంబంధించిన ఫాం 6, 7, 8 ప్రాసెస్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పారదర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేయడంలో జాగ్రత్తవహించాలని సూచించారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల జాబితాను నిర్ధారించాలని, గరుడ(బిఎల్ఓ) యాప్‌లో వివరాల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలని, పోలింగ్ స్టేషన్లను సందర్శించి అన్ని సౌకర్యాలు ఉన్నాయా చూసుకోవాలని, ఇంకా ఎవైన అవసరమైతే సమకూర్చాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం తాడ్వాయి నుండి పసర మార్గం మధ్యలో జాతీయ రహదారిలో గల జలగలంచ బ్రిడ్జిని కలెక్టర్ పరిశీలించారు. వర్షాల కారణంగా నీటి ప్రవాహానికి రోడ్డు ధ్వంసం కాకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, నేషనల్ హైవేస్ ఈఈని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి

**చెన్నారావుపేట, జులై 18, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లోకి వస్తున్న ఆర్టీసి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని లింగాపురం గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్ అన్నారు. గతంలో నర్సంపేట డిపో బస్సు గురిజాల, లింగాపురం, చిన్నగురిజాల, గొల్లపల్లి గ్రామాలకు సర్వీసులు కొనసాగేవి. అలాంటివి కోవిడ్ మూలంగా సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో ఈ మార్గంలో ఆర్టీసి సేవలను అధికారులు తిరిగి కొనసాగించారు. ఈ మార్గంలో విద్యార్థులు ప్రజల సౌకర్యార్థం ఉదయం, సాయంత్రం వేళలో బస్సును అందుబాటులో ఉంచుతామని డిపో మేనేజర్ మాధురి పేర్కొన్నారు. ఇట్టి బస్సు సర్వీసును మంగళవారం గ్రామానికి రావడంతో గ్రామ సర్పంచ్ తదితరులు అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తక్కు ఛార్జీలతో ఆర్టీసి ప్రయాణం ఎంతో సురక్షితమన్నారు. ప్రైవేటుకు వెళ్లిఇబ్బందులు పడేకంటే ఆర్టీసి సేవలను వినియోగించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ఆర్టీసి మరిన్ని సేవలు అందుబాటులోకి తెస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జీజీఆర్‌పల్లి సర్పంచ్ తుత్తురు కోమల రమేష్, పాఠశాల హెచ్‌ఎంలు రాంచందర్, సరితాబాయి, ఎస్ఎంసి చైర్మన్లు మడిపెద్ది రాములు, నర్సింహస్వామి, ఆర్టీసి సిబ్బంది రాజాలు, గోలనకొండ వేణు. ఎలుగోయ రవి, అమ్మిరెడ్డి రాజు, మైదం రాము తదితరులు ఉన్నారు.



# చిదినేపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



**కాటారం, జూలై 18, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని చిదినేపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీని మంగళవారం ఎన్నుకున్నట్లు ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ప్రకటనలో వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశలో భాగంగా ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబుల ఆదేశాల మేరకు గ్రామ గ్రామాని కాంగ్రెస్, అనుబంధ కమిటీలను వేస్తున్నట్లు తెలిపారు.

**-చిదినేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షునిగా జూకంటి శంకర్**

గ్రామ కమిటీ అధ్యక్షునిగా జూకంటి శంకర్, ఉపాధ్యక్షులుగా బుగ్గారపు మధు, కోరల్ల రాజయ్య, చీర్ల శ్రీనివాస్, నీలాల సంపత్, ప్రధాన కార్యదర్శిగా నగరపు వెంకటయ్య, కార్యదర్శిగా పట్టె చంద్రయ్య, బుర్రి శ్రీకాంత్, అధికార ప్రతినిధిగా కొడపాక రాములు, కోశాధికారి మంతెన వెంకటయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్‌గా బోనాల సతీష్, కార్యవర్గ సభ్యులుగా మిట్టపెల్లి రామకృష్ణ, అంతటి సుధాకర్, కాయిరి పోచమల్లు, అంబాల రాజమల్లు, పందుల కిష్టయ్య, కోరకోప్పుల హరిబాబు, బౌతు ప్రభాకర్, ముత్యాల శంకరయ్య, బాల్నె తిరుపతి రెడ్డి, గజ్జెల హన్మయ్య, ఒడేటి మహేష్, కటుకం శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా అంగడి వెంకటేశ్వర్లు, కోర్ల వెంకటేష్, ముఖ్య సలహాదారులుగా బౌతు వెంకటస్వామి, ఒడేటి బక్కయ్య, ముత్యాల రమేష్, మంతెన రాజయ్య, పోట్ల సడవలి, తాళ్లపల్లి సమ్మయ్య , అంతటి లక్ష్మీనారాయణ తదితరులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

**-చిదినేపల్లి యూత్ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు**

**-అధ్యక్షునిగా మంతెన రాజశ్రీను**

చిదినేపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధ్యక్షునిగా మంతెన రాజశ్రీను. గౌరవ అధ్యక్షునిగా బోనాల రమేష్, ఉపాధ్యక్షులుగా బాల్నె రాకేష్, అడ్డూరి రాజు, అంతటి నాగారజు, ప్రధాన కార్యదర్శిగా జూకంటి మధు, కార్యదర్శిగా మాచిడి సాగర్, ఎత్తురాజి గణేష్, ఎల రంజిత్, అధికార ప్రతినిధిగా మంతెన శేఖర్, కోశాధికారిగా గడ్డం ధనూష్, సోషల్ మీడియా ఇంచార్జ్‌గా జాడీ అజయ్, ముత్యాల అజయ్, కార్యవర్గ సభ్యులుగా జాడీ రాజేష్, బౌతు శ్రీను, మంతెన సమ్మయ్య, బుద్ధ రమేష్, నగురపు సంతోష్, ముల్కాల రమేష్, కొయ్యల సతీష్, అనపర్తి బానేష్, జూకంటి రాజు తదితరులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో చిదినేపల్లి ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, నాయకులు కుమ్మరి అశోక్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సహకరించాలి



**కాటారం, జూలై 18, ప్రభాతవార్త**

ప్రజలకు ఇబ్బందులు కలుగ కుండా సహకరించాలని కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, ఎంపిఓ ఆర్.ఉపేంద్రయ్యలు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక 13వ రోజుకు చేరుకొంది. దీంతో మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఎక్కడ వేసిన చెత్త అక్కడే పేరుకొని పోయింది. వర్షకాలం నేపథ్యంలో ప్రజలు వ్యాధుల భారిన పడే ప్రమాదముందని, ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు ప్రయివేటు కూలీలతో చెత్త చెదారాన్ని తొలగింపజేశారు. అంతేగాకుండా ఏదైనా సమస్యలుంటే ప్రజాస్వామ్య బద్ధంగా చేసుకోవాలే కానీ, నిబంధనలకు విరుద్ధంగా పనులను అడ్డుకుంటే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ కార్మికుల సమ్మెకు మేము అడ్డుపడబోమని, ప్రభుత్వం, పైఅధికారుల ఆదేశాలతోనే స్థానికంగా ఉన్న గ్రామ పంచాయతీ పరిపాలన సౌలభ్యంలో భాగంగా త్రాగునీరు, పరిసరాల పరిశుభ్రత, విద్యుత్ ఇతరత్రా పనులకు ఆటంకం కలుగుతున్న నేపథ్యంలో ప్రయివేటు కూలీలతో పనులు చేయించుకోవాల్సి వస్తుందని తెలిపారు. దీంతో పంచాయతీ కార్మికులు ప్రయివేటు కూలీలు చేస్తున్న పనులను అడ్డుకొని నిరసించారు. ఎంపిడిఓ, ఎంపిఓ రంగ ప్రవేశం చేసి పంచాయతీ కార్మికులకు సర్ది చెప్పారు. ఈకార్యక్రమంలో కాటారం పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




# చెత్తను తొలగిస్తే సమ్మెను ఉధృతం చేస్తాం..

**-పంచాయతీ కార్మికుల జేపీసీ నాయకులు**

**-అధికారులకు మొరపెట్టుకున్న జీపి కార్మికులు**

**కాటారం, జూలై 18, ప్రభాతవార్త**



గత 13రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా తమ డిమాండ్ల సాధన కోసం చేస్తున్న సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం, అధికారులు ప్రయత్నిస్తే నిరవధిక సమ్మెను మరింత ఉధృతం చేస్తామని పంచాయతీ కార్మికుల జేపీసీ నాయకులు దోమల శ్రీనివాస్, మెండ మల్లేష్‌లు హెచ్చరించారు. మంగళవారం కాటారం మండల కేంద్రంలోని కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో పేరుకపోయినా చెత్త నిలువలను తొలగించే పనులును ప్రయివేటు కూలీలతో అధికారులు చేపట్టారు. దీంతో సమీపంలో సమ్మె చేపడుతున్న పంచాయతీ కార్మికులు, జేపీసీ నాయకులు పనులను అడ్డుకొని, అధికారులను వేడుకున్నారు. ఈకార్యక్రమంలో జేపీసీ నాయకులతో పాటు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో రెండు మూగ జీవాలు బలి..!

**కాటారం, జూలై 18, ప్రభాతవార్త**



కాటారం మండలంలోని బూడదపల్లిలో మంగళవారం రెండు మూగజీవాలు వేర్వేరు ప్రదేశాల్లో విద్యుత్ ఘాతంతో మృత్యువాత పడ్డాయి. అధికారుల నిర్లక్ష్యం మూలంగానే అనేక సంఘటనలు ప్రతి ఏటా జరుగుతున్నట్లు మండల ప్రజలు, రైతులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెలితే..మంతెన రామయ్యకు చెందిన ఆవు, ఎనగంటి తిరుపతికి చెందిన దుక్కిటెద్దు మృత్యువాత పడ్డాయి. దీంతో బాధిత రైతులు బోరున విలపించారు. రామయ్యకు చెందిన ఆవు విలువ రూ.40వేలు, ఎనగంటి తిరుపతికి చెందిన దుక్కిటెద్దు విలువ రూ.50వేల వరకు ఉంటుందని బాధిత రైతులు విలపిస్తు తెలిపారు. ఏది ఏమైనా ట్రాన్స్‌కో అధికారులు ఇలాంటి సంఘటనలు జరుగకుండా చుట్టూరా కంచెను ఏర్పాటు చేసి జాగ్రత్తలు పాటించేలా చూడాలని పలువురు కోరారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**గూడూరు, జూలై 18, ప్రభాతవార్త**

త్రైత సిద్ధాంతం-ప్రభోధ సేవాసమితి ఇందూ జా ్ఞన వేదిక మహబూబాబాద్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మంగళవారం త్రైత సిదా ్ధంత ఇందూ ధర్మ ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ గురుపౌర్ణమి ఆరాధ్యుడు శ్రీకృష్ణ భగవానుడే అన్నారు. ఆది మధ్యాంత రహితుడైన పరమాత్మ భూమిపై శ్రీ కృష్ణుడిగా జన్మించాడని, దేవుడే మనిషిగా అవతరిస్తే అతడినే గురువుగా సంబోధించాలని అన్నారు. సేవాసమితి మహబూబాబాద్ కమిటి అధ్యక్షురాలు కృష్ణవేణి, సభ్యులు ఉమేష్, శివ, హేమలత, అనిత, రాజు, భార్గవి, కృష్ణవేణి, రజిత, వీరస్వామి, చిన్మయిడోరా, బన్నీ, లలిత,

# స్వామి వారిని దర్శించుకున్న సిబిఐ మాజీ జేడి

**కాటారం(కాళేశ్వరం), జూలై 18, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని మంగళవారం సిబిఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయంలో ఆలయ ఈఓ మహేష్, ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడి రాంరెడ్డి, ఆరెల్లి సత్యనారాయణ గౌడ్, శ్యాంసుందర్ దేవుడా, ప్రశాంత్ రెడ్డి, రాజయ్య, కలికోట దేవేందర్‌లు స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# రాజకీయ కమిటీ కార్యదర్శిగా సోమ శాంత కుమార్



**మహముత్తారం, జూలై 18, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహసభ 'రాజకీయ కమిటీ' కార్యదర్శిగా మహముత్తారం పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్, ఆర్యవైశ్య మహసభ కార్యవర్గ సభ్యులుగా శిరుప అనిల్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు అమరావతి లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శి వంగేటి అశోక్‌లు తెలిపారు. ఈసందర్భంగా శాంత కుమార్ మాట్లాడు తూ.. ఆర్యవైశ్యులు రాజకీయ రంగంలో రాణించాలని అన్నారు. ఈసందర్భంగా ఆర్యవైశ్య సంఘం జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు, వైశ్య సంఘం నాయకులకు, సహకరి ంచిన వైశ్య కుటుంబాలందరికీ కృతజ్ఞత పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# కిసాన్ సెల్ మండల అధ్యక్షుల నియామకం

**-వెల్లడించిన జిల్లా అధ్యక్షులు వొన్న వంశవర్ధన్ రావు**

**భూపాలపల్లి రూరల్, జూలై 18, ప్రభాతవార్త**

ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు, డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సంకెట అన్వేష్ రెడ్డిల ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులను నియమించినట్లు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వొన్న వంశవర్ధన్ రావు మంగళవారం ప్రకటనలో వెల్లడించారు. కిసాన్ సెల్ భూపాలపల్లి మండల అధ్యక్షునిగా మందల రాజిరెడ్డి, గణపురం మండల అధ్యక్షునిగా చింతిరెడ్డి సమ్మిరెడ్డి, రేగొండ మండల అధ్యక్షునిగా ఎడ్ల మల్లారెడ్డి, చిట్యాల మండల అధ్యక్షునిగా కాసం రాజిరెడ్డి, టేకుమట్ల మండల అధ్యక్షునిగా బొడ్డు తిరుపతి, మొగుళ్లపల్లి మండల అధ్యక్షునిగా మల్‌సాని రాజేశ్వర్ రావు, కాటారం మండల అధ్యక్షునిగా తోడే మాధవ రెడ్డి, మహదేవపూర్ మండల అధ్యక్షునిగా మేసినేని క్రిష్ణారావు, పలిమెల మండల అధ్యక్షునిగా దాసరి సంతోష్, మహముత్తారం మండల అధ్యక్షునిగా గుంపుల రామయ్య, మల్హర్‌రావు మండల అధ్యక్షునిగా ఇప్ప మొండయ్యలను నియమించినట్లు వంశవర్ధన్ రావు తెలిపారు.

# ఆధిపత్య పోరులో అధికులెవరో?

**దుమ్మెత్తి పోసుకుంటున్న నేతలు!**

**ప్రధాన పార్టీలో విమర్శనాస్త్రాలు!**

**పరకాల- ప్రభాతవార్త:**

పరకాల సెగ్మెంట్‌లో ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. ప్రధాన పార్టీలో అంతులేని విమర్శనాస్త్రాలు ఉపయోగిస్తున్నారు. ఇటీవల, రౌడీలు, గుండాగిరి, లాంటి పరుష పదాలతో తూలనాడడం పరకాల రాజకీయం రగులుకోంది. ఆ నిప్పు కణం కేసిఆర్‌ది అయితే బిఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ పార్టీ నేతలు తామేమి తక్కువ కాదంటూ ఆ నేతల పూర్వ చరిత్రనే ఏరిపారేశారు. ఇదే క్రమంలో బిజెపి నాయకులు సైతం బిఆర్ఎస్ పార్టని పరకాల సెగ్మెంట్‌లో నామరూపాల్లేకుండా చేస్తామని కాంగ్రెస్ పార్టీలాగానే బిజెపి సైతం కంకణం కట్టుకుంది. కాంగ్రెస్, బిజెపి పార్టీలు, స్థానిక ఎమ్మెల్యే పూర్వ అధికార దుర్వినియోగ చర్యలను ప్రజలకు విమర్శిస్తున్నారు. గతంలో ఎమ్మెల్యే రామ మందిర నిర్మాణానికి బిజెపి చందాలు వసూలు చేస్తున్న చేసిన వాఖ్యలతో జరిగిన పరిణామాలను అలాగే దళిత ఉద్యోగులు పట్ల అనుచిత వాఖ్యలు, అంబేద్కర్ విషయంలో నోజు జారిన మాటలు తదితర చర్యలతో పాటు అనేక విషయాలను విమర్శనాస్త్రాలుగా ప్రయోగిస్తున్నారు. బతుకమ్మ పండుగ సమయంలో బతుకమ్మలపై కారు నడిపించిన ఉదాంతాన్ని ఉద్ఘాటిస్తున్నారు. రైతుల భూములకు అక్రమించుకుంటున్నాడని, మట్టిని సైతం అమ్ముకుంటున్నాడని, కాంట్రాక్ట్ పనులను బినామీ పేర్లతో చేస్తూ దండుకుంటున్నారని ఆ రెండు పార్టీలు ఆరోపిస్తున్నాయి. అయితే ఇదంతా తాను చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే పుకార్లు సృష్టిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే కొట్టి పారేయడం గమనార్హం. అయితే ప్రతిపక్ష పార్టీలన్నీ ప్రస్తుతం అధికరంలో ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేను గద్దె దింపడమే లక్ష్యంగా పెట్టుకొని తమదైన రీతిలో ప్రణాళికలు సిద్దం చేసుకుంటున్నట్లు సమాచారం. కాగా ఈ పరస్పర ఆరోపణ విమర్శనాస్త్రాలతో అధికారులెవరు అవతారో మరీ? ఓటరు మహాశయం ఆలోచించూ!

# రైతు ఏడ్చిన ప్రభుత్వం బాగుపడిన దాఖలాలు లేవు: కొండేటి శ్రీధర్

ప్రభాతవార్త- హన్మకొండ:

రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం చరిత్రలో బాగుపడిన దాఖలాలు లేవు అని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, బిజెపి హనుమకొండ అధ్యక్షురాలు రావుపద్మలు అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కిసాన్ మోర్చా హనుమకొండ, వరంగల్ జిల్ల వారి ఆధ్వర్యంలో రైతుల లక్ష రూపాయల రుణమాఫీ, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసిఆర్ ఆబ్‌కి బార్ కిసాన్ సర్కార్ అంటూ దేశ పర్యటన చేస్తున్నారు తప్పితే ఇక్కడి రైతులను పట్టించుకోవడం లేదని రైతుల రుణమాఫీ



చేస్తానని రాజ్యాధికారి దక్కించుకున్న కేసిఆర్ వారిని మోసం చేసారని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించలేక వారి దృష్టి మర్చేలా రైతుబంధు పథకాన్ని సీఎం కేసిఆర్ తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. కేంద్రంలో నరేంద్రమోడి ప్రభుత్వం రైతుల కోసం ఫసల్ భీమా, కనీస మద్దతు ధర, ఎరువులపై రాయితి తెచ్చి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం రైతులు ఎన్నో బాదలు పడుతున్నా కేసిఆర్ ఫార్మ్ హౌస్ వదిలి బాయటకు రావడం లేదని, రైతు రుణమాఫీ ముచ్చట లేదని, అకాల వర్షాల వలన నష్టపోయిన రైతుల గురించి ఆలోచన లేదని నకిలీ విత్తనాలతో రైతుల తీవ్రంగా నష్టపోతున్న కేవలం తన కుటుంబం బాగు కోసమే ఆలోచిస్తూ ప్రజలను వంచించాడని ఎం. అడిగిన కాళేశ్వరం ముచ్చట తీస్తున్నాడు. అని టీబీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు ఇచ్చిన రుణాలను పూర్తి స్థాయిలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేసిఆర్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో రైతులే గద్దె దింపడం ఖాయం అని హెచ్చరించారు.

## నామ రూపాల్లేని డ్రైనేజీ..!

**-ఇదీ దశాబ్ధి పురోగతి**

**-22వ వార్డు దుస్థితి**

**పరకాల, జులై 18, ప్రభాతవార్త**

పరకాల బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్ అది. అక్కడి నుంచి జయడిలాక్స్(సిఎస్ఐ) రోడ్డు 22వ వార్డు కౌన్సిలర్ పరిధిలోనిది. ప్రథమంలో గ్రామ పంచాయతీ వ్యవస్థ అప్పుడు నిర్మించిన డ్రైనేజీ అది. కొన్నాళ్లపాటు సైడు కాలువ పారిశుద్ధ్య సిబ్బంది చేత శుభ్రపరచబడినదే. పెరుగుతున్న నివాసాలతో ఆ ప్రాంతంలో షాపంగ్ దుకాణాలు



వెలిశాయి. అప్పటి నుంచి దానిని పరిశుభ్రపరిచే పరిస్థితులు లేకుండా పోయాయి. దాంతో వర్షాకాలం వచ్చిందంటే రోడ్డు డ్రైనేజీగా మారిపోతుందని స్థానికులు చెఉతున్నారు. రెండేళ్ల క్రితం వరకు ఉన్న డ్రైనేజీని మొరం పోసి నామరూపాలు లేకుండా పోచంపల్లి, రంగయ్యపల్లి, రేపాక, ఆటోవాలాలు అడ్డగా మార్చుకున్నారు. ఈ డ్రైనేజీ ప్రక్కనే ఖబరస్తాన్, ఈద్గా, మసీదులు ఉన్నాయి. మసీదులో నమాజ్ చేసిన నీళ్లు, టాయిలెట్ నీళ్లు, ఆ డ్రైనేజీ గుండానే ప్రవహించేవి. అ నీళ్ల వెళ్లడానికి డ్రైనేజీ వరకు పైప్‌లైన్ కూడా మసీదు వాళ్ల వేయడం గమనార్హం. కాగా ప్రస్తుతం ఆ సైడు కాలువలను మూసి వేయడంతో మసీదుకు చెందిన మురికి నీరు ఖబరస్తాన్‌లోనే నిలిచిపోతుంది. దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాగా దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా ఆయన డ్రైనేజీ పట్టిన దుర్గతిని తొలగించడానికి స్థానికులు కోరుతున్నారు.

# ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి**

**పరకాల, జులై 18, ప్రభాతవార్త**

ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేసి సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి తీసుకురావాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని లలితా కన్వెన్షన్ హాల్‌లో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా టిఫిన్ డబ్బా ఇష్టాగోష్టిలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రేమేందర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కులం, మతం, చిన్నా, పెద్ద తేడాలు లేకుండా అందరితో కలిసి సద్ది పంచుకోవడం మంచి పరిణామమని ఇది పార్టీ బలోపేతానికి దోహదపడుతుందన్నారు. రాబోవు అసెంబ్లీ, సాధారణ ఎన్నికల కోసం నేత మధ్య సమన్వయం, భవిష్యత్తులో ఏవిధం పార్టీని ముందుకు తీసుకెళ్లాలి. రాభోయే ఎన్నికలు ఏ విధంగా ఎదుర్కోవాలి. సంస్థాగత విషయాలు, నెల రోజులకు సరిపడే ప్రణాళికలు మొదలైన విషయాల మీద చర్చించారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పెసరు విజయచందర్‌రెడ్డి, డా.సిరంగి సంతోష్‌కుమార్, గుజ్జ సత్యనారాయణరావు, రాష్ట్ర నాయకులు దేవు సాంబయ్య, దేవునూరి మేఘనాథ్, జిల్లా



ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంతిలాల్, కొండి జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, ఉపాధ్యక్షులు గురుజాల శ్రీనివాస్‌రెడ్డి, ముత్యాల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పడగాల రాజ్‌కుమార్, జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతికుమార్, నియోజకవర్గ కన్వీనర్ ములుక ప్రమోద్, నియోజకవర్గ కో కన్వీనర్ మాదారపు రతన్‌కుమార్, కౌన్సిలర్లు, కొలనుపాక భద్రయ్య, సీనియర్ నాయకులు మేకల రాజవీరు, బాసాని సోమరాజు, నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు మండల ఇంచార్జిలు డివిజన్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేయాలి: చీఫ్‌విప్



ప్రభాతవార్త- హన్మకొండ:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి నిధులు కేటాయింపు, విద్యారంగ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ సెక్రటరి అండర్ టెక్నికల్ ఎడ్యూకేషన్ కమీషనర్ వాకాటి కరుణను ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినతిపత్రంలో పొందుపర్చిన అంశాలు హన్మకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో నూతన భవన నిర్మాణానికి 33 కోట్ల రూపాయల నిధుల మంజూరు, కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫేసర్స్ పీఆర్సీ బకాయిలు పెండింగ్ సమస్యలు పరిష్కారానిక కృషి చేయాలని వినతిపత్రంలో కోరారు. సమస్యలపై వాకాటి కరుణ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వాటిని పరిష్కరించేందుకు చొరవ చూపుతానని తెలిపారు.

## మైలారంలో ఉచిత వైద్య శిబిరం

**రాయపర్తి, జులై 18, ప్రభాతవార్త**

మండలంలోని మైలారం గ్రామంలో బాలవికాస, శ్రీలక్ష్మినరసింహ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా లేతాకుల సుమతియాదవరెడ్డి మాట్లాడుతూ బాలవికాస సంస్థ స్వచ్ఛందంగా సేవలు అందించడం చాలా గర్వకారణం అన్నారు. సీజనల్ వ్యాదులకు తగ్గట్లుగా అడవారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ రంగుకుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలామంచి శ్రీనివాస్‌రెడ్డి, డా.నిఖిల్, అనూష, ప్రసన్న, కృష్ణవేణి, సుభాష్, పాషా, బాల వికాస ప్రతినిధులు రాణి, ఫాతిమా, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.






## ఓరుగల్లు ఆలయాలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్లు

ప్రభాతవార్త- హన్మకొండ:



హనుమకొండ జిల్లాలో గల వేయిస్థాంబాల ఆలయాన్ని భద్రకాళి ఆలయం, వరంగల్ జిల్లాలోని వరంగల్ కోటను, ఆరు మంది ట్రైనీ కలెక్టర్లు సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయాలలో ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి ఆలయ చరిత్రను వివరించారు. వరంగల్ కోట చరిత్రను వారికి వివరించారు. అంతకుముందు ట్రైనీ కలెక్టర్‌ల బృందం హరిత హోటల్‌లో హనుమకొండ జిల్లా కలెక్టర్ సీక్తాపట్నాయక్, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, మున్సిపల్ కమీషనర్ రిజ్వాన్‌బాషాలను మర్యాదపూర్వకంగా కలిశారు. ట్రైనీ కలెక్టర్‌లను వారు శాలువాలతో సల్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్లు శ్రద్ధశుక్ల(హనుమకొండ), కిరణ్మయికొప్పిషెట్టి(నిజామాబాద్), నారాయణ అమిత్‌మలంపటి(వికారాబాద్), వికాస్ మహాతో(ఆదిలాబాద్), ఉమాశంకర్‌ప్రసాద్(జయశంకర్‌భూపాలపల్లి), మయాంక్‌సింగ్(ఖమ్మం)లు పాల్గొన్నారు.

## జీపీ కార్మికులకు సరిపడా వేతనాలు చెల్లించాలి

**పరకాల, జులై 18, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు సరిపడా వేతనాలు చెల్లిచకుండా వారితో వెట్టి చాకిరి చేయించుకుంటోందని జీపీ కార్మికుల జేఏసీ మండల అధ్యక్షుడు కోరె సంతోష్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని ఎంపిడివో కార్యాలయం ముందు 13 రోజులుగా కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్మికుల నిరవదిక సమ్మె చేస్తున్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్మికులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న అందరికి 60 జీవోని సవరించి కేటగిరిల వారిగా పంచాయతీల్లో పనిచేస్తున్న వివిధ విభాగాలోని సిబ్బందికి హోదా కల్పించి కనీస వేతనం 19వేల రూపాయలు ఇవ్వాలని, గ్రామ పంచాయతీ నిధుల నుండి కాకుండా ప్రత్యేక నిధుల నుండి వేతనాలు చెల్లించాలని కోరారు. ప్రమాదశాత్తు సిబ్బంది మరణించినట్లయితే వారి కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం కల్పిస్తూ మరణించిన వారికి పది లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే పంచాయతీలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు జగ్జీవన్, నాయకులు శ్రీనివాస్, కిరణ్, ఆనందరావు, ఐలయ్య, రాజసమ్మయ్య, సాంబయ్య, రమేష్, తిరుమల, సౌందర్య, యశోద, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి

**రాయపర్తి, జులై 18, ప్రభాతవార్త**



మండలంలోని ఆర్ అండ్ఆర్ కాలనీలో ఇటీవల సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో సీటు సాధించిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ చెడుపాక కుమారస్వామి ఉచితంగా నోట్ బుక్‌లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు జగన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

### నిండు వర్షంలో ఎంజెపి ఆర్‌సిఓ తీరు నిరసిస్తూ

## వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన

**నర్సంపేట, జులై 18, ప్రభాతవార్త**

నిండు వర్షంలో ఎంజెపి ఆర్‌సిఓ తీరు నిరసిస్తూ ఏబిఏస్ఎఫ్,ఏఐఎఫ్‌డిఏస్,ఎంఏస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఏబిఏస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్,ఏఐఎఫ్‌డిఏస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, ఎంఎస్ఎఫ్ ముఖేష్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల సమస్యల మరియు ట్రాన్స్‌ర్ల ఇంటర్మీడియట్ అడ్మిషన్ కోసం ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి వివిధ ప్రాంతాల నుండి సుమారు 10 గంటల 30 నిమిషాల నుండి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు కార్యాలయం వచ్చి వారి సమస్య చెప్పుకోవడానికి సంబంధిత ఎంజెపి ఆర్‌సిఓ మనోహర్‌రెడ్డికి ఫోన్ చేయగా సమస్యపై ఫోన్ ఎత్తకుండా విద్యార్థుల పట్ల వివక్షత చూపుతూ అవసరం ఉంటేనే కార్యాలయంకు ఆండి లోకపోతే పొమ్మనే విధంగా మాట్లాడుతున్నారని విద్యార్థులు చెబుతున్నారు. గురుకుల సమస్యలు చెప్పుకోవడానికి కార్యాలయానిక వెళితే కార్యాలయంకు ఎవరు రావద్దు అని హెచ్చరిస్తున్నారు. గతంలో కూడా విద్యార్థుల పట్ల నిరక్ష్యం చేస్తున్నారని పై అధికారుల దృష్టికి తీసుకువెళితే పై అధికారులు స్పందించి ఇతని శాఖపరమైన చర్యలు తీసుకున్నారు. అయినా తీరు మారలేదని తీరుమారని ఆర్సీ వో మనోహర్‌రెడ్డి ఇటీవల కాలంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని వివిధ దినపత్రికలలో రావడంతో అట్టి సమస్యలు అధికారి దృష్టికి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తీసుకువెళ్లామని కార్యాల యానికి వెళ్లగా కార్యాలయంలో ఉండుడు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తడు... ఆఫీసు సమయంలో ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తగలరని మెసేజ్‌పెడితే కలెక్టర్ కార్యాలయంకు ఫోన్ నెంబర్ ఉందా అలాగే సమస్యలు ఉంటే కార్యాలయం వచ్చి సమస్య పరిష్కరించుకోవాలని మేసేజ్ పెడుతారు.



కార్యాలయం వస్తే కార్యాలయంలో ఉండరు. అదేవిధంగా గురుకులాల్లో నాణ్యత నియమాలను పాటించాలని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు చెప్పినప్పటికి కూడా వారిపై చర్యలు తీసుకోవాడం లేదన్నారు. ఇట్టి సమస్యలపై సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న సంబంధిత అధికారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థిత సంఘాల ఆధ్వర్యంలో కోరారు. కార్యక్రమంలో వినయ్‌ప్రమోద్, ప్రశాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### 24 గంటల విద్యుత్ అక్కర్లేదు అన్న మంత్రి దయాకర్ రావు

## రైతులకు బహిరంగా క్షమాపణ చెప్పాలి

**-మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్**

**నర్సంపేట, జులై 18, ప్రభాతవార్త**

రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ విద్యుత్తు అక్కర్లేదు అని చెప్పిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రైతులకు బహిరంగ క్షమాపన చెప్పాలని లేని పక్షంలో నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చెప్పించాలని నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ డిమాండ్ చేశారు.తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి అమెరికాలో మీడియా ప్రతినిధులు మేధావులు ప్రశ్నిస్తున్న సమయంలో 24 ఉచిత విద్యుత్ అవసరమా,మీ ప్రభుత్వంలో కొనసాగిస్తారా అనే ప్రశ్నకు సమాధానం ఇస్తూ మూడెకరాలోపు సన్నకారు తెలంగాణలో 95 శాతం మంది ఉన్నారని గంటకు ఎకరం చొప్పున మూడు ఎకరాల భూమి ఉన్నవారికి మూడు గంటలు ఒకరోజు సగటున ఎనిమిది నుంచి తొమ్మిది గంటలు నాణ్యమైన విద్యుదిస్తే సరిపోతుంది కానీ తెలంగాణ ప్రభుత్వం 24 గంటల విద్యుత్తు రైతులకు ఉచితంగా ఇస్తున్నామని చెబుతూ వేల కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడుతున్నారని అని చెప్పే క్రమంలో ఆ మాటను వక్రీకరించి



రైతులకు కేవలం మూడు గంటలే ఉచిత విద్యుత్తు అని రేవంత్ రెడ్డి అన్నట్లుగా మంత్రి కేటీఆర్ వక్రీకరించడం ఇక్కడ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దాన్ని పట్టుకొని దిష్టిబొమ్మ దహనం రైతు వేదికల వద్ద సభలు పెట్టుకొని ప్రజలు చీకొడుతున్న అదేపనిగా కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డిని బదిలాం చేసే పని పెట్టుకున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు పథకాన్ని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని గతంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత ఉందని అన్నారు.

## నర్సంపేట నియోజకవర్గ మహిళలకు అద్భుత అవకాశం

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నర్సంపేట, జులై 18, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ కృషితో సిఎస్ఆర్ వారి సహకారంతో కెఎన్ఆర్సి కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మున్సిపల్‌తో సహా 6 మండలాలు కలిపి ఒక్కో మండలంలో 10 సెంటర్ల చొప్పున సెంటర్‌కు 50 మంది.మండలం మొత్తంగా 500 మంది చొప్పున 7 మండలాలు కలిపి నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 3500 మంది మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణతో పాటు ఉచితంగా మిషన్లను అందజేయడం జరుగుతుంది.ఇట్టి కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రంలో మొదటి దశగా గౌరవ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించనున్నారు.నెక్కొండ మండలంలోని ఒక్కో సెంటర్‌కు 50 మంది చొప్పున 10 సెంటర్లు కలిపి శిక్షణ ఇచ్చి వారికి శిక్షణ కాలం 30 రోజుల పాటు మంచి రుచికరమైన భోజనంతో వీక్లి వన్స్ నాన్ వెజ్ కూడా అందించబడుతుంది.ప్రతీరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కేంద్రం నడపబడుతుంది.మొదటి దశగా బుధవారం నెక్కొండ మండలంలో ప్రారంభించుకొని మరో రెండు నెలల్లో నియోజకవర్గంలో మున్సిపల్‌తో సహ మిగతా అన్ని మండలాల్లో



కూడా ఉచిత శిక్షణ కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు.శిక్షణ అనంతరం లేబర్ యాక్ట్ ప్రకారం 12-15 వేల రూపాయల సాలరీతో టెక్స్‌టైల్ పార్క్,కై టెక్స్, యంగ్ వన్ కంపెనీల్లో మహిళ స్వశక్తితో ఎదిగి కుటుంబానికి ఆర్థిక చేయూత నిచ్చే విధంగా ఉద్యోగ అవకాశాలున్నాయని ఇంత చక్కటి అవకాశాన్ని గృహి ణులు, నిరుద్యోగ మహిళ మణులు,తప్పక సద్వినియోగ పర్చుకోవాలని ఈ సందర్భం గా కోరుతూ ఇట్టి కుట్టు మిషన్లను జులై 24వ తేదీన మంత్రివర్యులు కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని శిక్షణ పొందిన వారికి అంది చనున్నట్లు ఎమ్మెల్యేపెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు.

## ప్రతిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**దుగ్గొండి, జులై 18, ప్రభాతవార్త**

మండలంలోని మేడపల్లి గ్రామంలో ప్రతిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి మందులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ప్రతిమ వైద్య నిపుణులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా అనారోగ్య సమస్యలు ఎదురైతే వెంటనే వైద్యులను సంప్రదించి తగు చికిత్స చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.చంద్రయ్య, ఆర్.వెంకటేశ్వర్లు, రమేష్, బాలవికాస ప్రతినిధులు రమ తదితరులు పాల్గొన్నారు.

## వందలాది కార్మికులతో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడి



**నర్సంపేట, జులై 18, ప్రభాతవార్త**

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడి చేయడం జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగులు గత 40 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో నిత్యం పారిశుద్ధ్య పనులు మంచినీటి సరఫరా తదితర అనేక పనులతో గ్రామలను ఉంచుతూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవ చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేయడం జరుగుతుంది.రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి అధికారులను పంపుతూ స్పెషల్ డ్రైవ్ పేరుతో గ్రామాలలో నాలుగు రోజులుగా కొత్తగా కార్మికులను పెట్టి పనులు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది అందుకు మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం జిల్లాలోని కొడిమ్యాల మండల కేంద్రంలో పంచాయతీ సిబ్బందికి 10 నెలలుగా వేతనాలు లేవని తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని ముందు మా సమస్యలు పరిష్కరించాలని గ్రామాలలో మేము చేసే పని ఇతరులతో చేయిస్తే తక్షణమే అడ్డుకుంటామని మా పొట్ట మీద కొట్టొద్దని వివరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని అన్నారు.ఈ నెల 20న టెంట్ల వద్ద కుటుంబ సభ్యులతో నిరసన దీక్ష ఈ నెల 21న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా మరియు వినతిపత్రం సమర్పణ జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ జిల్లా కార్యదర్శి అబ్బాదాసి అశోక్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన కుమారస్వామి, గ్రామపంచాయతీ కార్మిక నాయకులు జన్ను శ్రీను, పున్నం ఆనంద్, శనిగరం రాజేశ్వర్, ఎండీ యాకుబ్ పాషా, కాసు యాకయ్య, గాదం రాజులు, గార్లపెల్లి రాజు, భూక్య నరేష్, సీఐటీయు నాయకులు జిల్లా కందికొండ రాజు, గడ్డమీది బాలకృష్ణ పాల్గొన్నారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా అనంతరెడ్డి

**చెన్నారావుపేట, జులై 18, ప్రభాతవార్త**



సిపిఐ మండల కార్యదర్శిగా పత్తి అనంతరెడ్డి సహాయ కార్యదర్శిగా గుగులోతు నర్సి ంహులు ఎన్నికయ్యారు. గతంలో కార్యదర్శిగా ఉన్నటువంటి మర్రి సాంబయ్య అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. దీంతో పదిమందితో కూడిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. అలాగే వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శిగా నర్సింహ నియమితులయ్యారు.

**సాంబయ్యకు ఘన నివాళి..**

కాగా సమావేశంలో స్వర్గీయ మర్రి సాంబయ్యకు కార్యకర్తలు ఘనంగా నివాళ్లర్పించి సంతాప సభ చేపట్టి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి అక్కపెల్లి రమేష్ మాట్లాడుతూ సాంబయ్య మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా సాంబయ్య పార్టీ కోసమే పనిచేశాడన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. అలాగే నూతన కార్యవర్గం ఐక్యంగా ఉండి పార్టీ అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలు ఎండగట్టాలన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకుడు గుంపెల్లి మునీశ్వర్, సీపీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇల్లందుల సాంబయ్య, బర్ల నర్సయ్య, మంచాల కొమ్మాలు, జన్ను సాంబయ్య, ఎరుకల శ్రీను, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల ఫలితమే వంట కార్మికుల వేతనాలు విడుదల

**సమ్మె తాత్కాలికంగా వాయిదా**

**సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్**

**ములుగు, జూలై 18, ప్రభాతవార్త :**

ఏఐటియుసి పోరాటాల ఫలితమే వంట కార్మికుల వేతనాలు విడదల చేస్తామని విద్యాశాఖ మంత్రి ప్రటించారని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ తెలిపారు. ములుగు డీఈఓ కార్యాలయం వద్ద జరుగుతున్న నిరవధిక సమ్మె సందర్భంగా డీఈఓ సమ్మె శిభిరం వద్దకు వచ్చి విద్యాశాఖ ప్రకటించిన అంశాలను తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఈ నెల 10, 11, 12 తేదీలలో జరిగిన సమ్మె మరియు 13వ తేదీన వేలాది మంది వంట కార్మికులతో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద జరిగిన మహాధర్నా ఫలితమే విద్యాశాఖ మంత్రి ప్రకటనని తెలిపారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించినందుకు వారు కృతజ్ఞతులు తెలిపారు. పెంచిన వేతనాలు సిఎం కేసిఆర్ ప్రకటించిన జీవో 8, ఫిబ్రవరి 2022 లో విడుదల చేయడం జరిగిందని, అప్పటి నుండి వేతనాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న ఏజెన్సీ వారికి సరుకులు అందజేయాలని, మెను చార్జీలు ప్రతి విద్యార్థికి రూ. 25 లు అందజేయాలని ఆయన కోరారు. నిరవధిక సమ్మె విజయవంతానికి



సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సామల రమ, జిల్లా ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి, రాష్ట్ర నాయకులు శోభ, పోరెడ్డి ప్రమీల, జిల్లా నాయకులు శ్రీనివాస్, సామ సమ్మక్క, కొర్సం సమ్మక్క, ఫర్వీణ, రమణ, పోశమ్మ, సరోజున, ఉమ, మణెమ్మ, సరిత, స్వరూప, భాగ్య, పద్మ, రాజక్క, కమలమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గానికి ఎమ్మెల్యే చేసింది శూన్యం

**బిఆర్ఎస్ మండల అద్యక్షుడు గంపా రాంబాబు**

**దళితబంధుతో దండుకున్నారు**

**ఇచ్చిన హామీలు నెరవేర్చు**

**ఎమ్మెల్యేపై స్టేషన్‌లో పిర్యాదు**



**వెంకటాపురం(నూగూరు), జూలై18, ప్రభాత వార్త:**

మండల కేంద్రంలోని స్దానిక అర్అండ్‌బి అతిధి నివాసం అవరణలో మండల బిఆర్ఎస్ పార్టీ అద్వర్యంలో మంగళవారంనాడు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య కేసిఆర్‌పై స్టేషన్‌లో పిర్యాదు ఇవ్వడం పట్ల బిఆర్ఎస్ శ్రేణులు బగ్గుమన్నాయి ఈసందర్భంగా మండల అద్యక్షుడు గంపా రాంబాబు మాట్లాడుతూ గెలిచి నియోజవర్గానికి పైసా పనిచేయని ఎమ్మెల్యే తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుపుతున్న సిఎం కేసిఆర్‌పై పిర్యాదు చేయడం హాస్యాదపదంగా ఉందన్నారు అసలు ఎమ్మెల్యేగా గెలిచి భద్రాచలం నియోజకవర్గానికి చేసింది ఎంటో చెప్పాలి అన్నారు గెలుపుకోసం గిరిజన యూనివర్సిటి, పాలెంవాగు ప్రాజెక్ట్ అదునీకరణ, జూనియర్‌కళాశాల, వైద్యశాలను అదునీకరణ అంటూ ఇక్కడి రెండు మండలాల ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచారు అని గెలిచి పట్టుమని పదిరోజులు కూడా ఈరెండు మండలాల్లో ఉండలేదన్నారు. నా నియోజకవర్గానికి ఇది ఇవ్వమని మంత్రుల దగ్గరిపోయిన సందర్భం లేదన్నారు అదే ములుగులో సీతక్క ప్రతిపక్ష ఎమ్మెల్యే నిధులు తెచ్చుకోని అభివృద్ధి చేసుకోలేదా అని ప్రశ్నించారు మన ఎమ్మెల్యేకి అది కూడా చేతకాదు అన్నారు. ప్రభుత్వం దళితబంధు ఇస్తే నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు వసూళ్ళు చేశారు అని రెండో విడుతకి కూడా భారీగా లబ్దిదారుల నుండి వసూళ్ళు చేసినట్లు అరోపణలు ఉన్నాయి అన్నారుదీనిపై విచారణ చేయాలని అయన డిమాండ్ చేశారు అంతేగాకా ప్రభుత్వం అందించే కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, రైతుబంధు చెక్కులు పంచడానికి తప్పా వలసవచ్చి ఈప్రాంతానికి చేసింది ఏం లేదన్నారు అది ఏంలేక ప్రభుత్వం, సిఎం కేసిఆర్‌పై అరోపణలు చేసి రాజకీయలబ్దిపోందాలని ఎమ్మెల్యే చూస్తున్నారు అన్నారు తగిన గుణపాఠం వచ్చే ఎన్నికల్లో ప్రజలే చెబుతారు అన్నారు అనంతరం ఎమ్మెల్యే తప్పుడు హామీలతో ఈప్రాంత ప్రజలను మోసగించారని ఎమ్మెల్యేపై స్దానిక పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు చిడెం యామిలి, పూజారి ఆదిలక్ష్మీ, కుంజా గంగా, పూనెం శ్రీదేవి, సత్యవతి, జెడ్‌పిటిసి పాయం రమణ, నాయకులు పిలారిశెట్టి మురళి, చిడెం నాగేశ్వరావు, వెల్పురి లక్ష్మీనారయణ, మద్దుకూరి ప్రసాద్, తదితరలు పాల్గొన్నారు.

# రెడ్కో చైర్మెన్ సతీష్‌రెడ్డికి మతి భ్రమించింది

**బడే నాగజ్యోతి మనుగడకే సీతక్కపై ఆరోపనలు**

**ఉచిత విధ్యుత్ ఇచ్చిందే కాంగ్రేస్ పార్టీ**

**బిఆర్ఎస్‌కి ములుగులో ఎమ్మెల్యే అభ్యర్థి కరువు**

**మరో సారి సీతక్క గెలుపు ఖాయం**

**ములుగులో బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు ఖాయం**

**కాంగ్రేస్ పార్టీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య**



**మంగపేట జూలై18, ప్రభాతవార్త**

గత 9సంవత్సరాలుగా రైతులకు ఋణమాఫీ చేస్తామని మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు రైతులను రాజు చేస్తామనడం విడ్డూరంగా ఉందని, రెడ్కో చైర్మెన్ సతీష్‌రెడ్డికి మతి భ్రమించి సీతక్కపై ఆరోపనలు చేస్తున్నారని, బడే నాగజ్యోతి బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ కోసం నాయకుల దృష్టిలో పడటం కోసమే కష్టపడుతూ ఎమ్మెల్యే సీతక్కపై ఆరోపనలు చేస్తున్నారని ప్రజలపై ఎవరు కపటి ప్రేమ వలకపోస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి సీతక్క ముందు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అడ్రస్ గల్లంతు ఖాయమని కాంగ్రేస్ పార్టీ ఎస్టీసెల్ ములుగు జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య ఆరోపించారు.

ములుగు నియోజకవర్గంలో రాజకీయ మనుగడ కోసం ఎవరు పాకులాడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎవరు సేవ చేస్తున్నారో తెలుసునని మా నాయకురాలు ఎమ్మెల్యే సీతక్క గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర లేదని ఇప్పటి వరకు అధికార బిఆర్ఎస్ పార్టీ ములుగులో ఎవరికి ఎమ్మెల్యే టికెట్ ఇస్తారో వారికే తెలియని పరిస్థితి రోజుకు ఒకరు వచ్చి సీతక్కను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. సతీష్‌రెడ్డికి మతిభ్రమించి మాట్లాడుతున్నారు. ఆయన ఏమి మాట్లాడుతున్నారో ఆయనకే తెలియని పరిస్థితి నెలకొంది. తాత్కాలిక జెడ్పీ చైర్మెన్ బడే నాగజ్యోతి మంత్రులను, నాయకులను, అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకోవడానికే సీతక్కపై నిత్యం ఏదో ఒక సందర్భంలో విమర్శలు చేస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి ములుగులో ఎవరికి టికెట్ ఇచ్చినా సీతక్క గెలుపును అడ్డుకో లేరు. సీతక్కను విమర్శించే నాయకులకు వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారని సోమయ్య హెచ్చరించారు. రైతులను రాజును చేయడమంటే వారికి ఋణమాఫీ చేయకుండా వారు బ్యాంకుల చుట్టూ తిరగడమేనా, 9సంవత్సరాలుగా రైతులకు ప్రభుత్వం ఎందుకు ఋణమాఫీ చేయలేదని ఆయన ప్రశ్నించారు. రైతులకు ఋణమాఫీ చేసిన ఘనత, రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చి ఆదుకున్నది కాంగ్రేస్ ప్రభుత్వం అని సోమయ్య అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఇవ్వరు అని ప్రచారం చేస్తున్న అధికార పార్టీ నాయకులకు బుద్ధి చెప్పే రోజులు వస్తాయని దమ్ముంటే ముందు బిఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించాలని సోమయ్య డిమాండ్ చేశారు. ములుగులో సగం మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేయడానికి సిద్ధంగా ఉన్నారని ముందుగా వారిని కాపాడుకోవాలని సోమయ్య హితవు పలికారు.

# టిఎస్‌డబ్ల్యూఆర్ కళాశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

**నర్సంపేట, జులై 18, ప్రభాతవార్త**

పట్టణంలోని వల్లబ్‌నగర్‌లో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకులంలో ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ గ్రూప్‌లో సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎస్ కుమారస్వామి తెలిపారు. ఈ విద్యా సంవత్సరం సీఈసీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుచున్నామని ఈ నెల 20వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# ములుగు వార్త

## నూతన కలెక్టర్‌ను కలిసిన బిజెపి నాయకులు



**ములుగు, జూలై 18, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా నూతన కలెక్టర్ ఇలా త్రిపాఠిని ములుగు బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి నాయక్, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, పాలసీ రీసెర్చ్ ఇంచార్జీ భూక్య రాజునాయక్, జిల్లా నాయకుడు భూక్య జవహర్ లాల్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు జినుకల కృష్ణాకర్‌రావు, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సరెండర్ అయిన మావోయిస్టులకు అండగా ఉంటాం

**ఓఎస్‌డి అశోక్ కుమార్**

**ములుగు, జూలై 18, ప్రభాతవార్త :**

సరెండర్ అయిన మావోయిస్టు నక్సల్స్‌కు పోలీసులు, ప్రభుత్వం అండగా ఉంటుందని ములుగు ఓఎస్‌డి అశోక్ కుమార్ అన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పై అదనపు కలెక్టర్ వై.వి గణేష్ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సరెండర్ అయిన మావోయిస్టులు, గుత్తికోయలు కోసం ఈ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని, స్వయం ఉపాధి కల్పనకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. వ్యాపారం స్థాయిని బట్టి రూ. 1 లక్ష నుండి రూ. 50 లక్షల వరకు లోన్‌లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. దీని కోసం 5 రోజుల నుండి 10 రోజుల వరకు శిక్షణా కార్యక్రమంకు హాజరుకావాల్సి ఉంటుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 35 శాతం రాయితీ ఇతరులకు 25 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో సుమారు 200 మంది ఔత్సాహికులు పాల్గొన్నారు. ఇతర సందేహాలకై కెవిఐసి జిల్లా నోడల్ ఆఫీసర్ సిహెచ్ రాజేశ్ సెల్ నెంబర్ 9493262703 ను సంప్రదించవచ్చునని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్, ఎల్‌డిఎంటి రాజ్ కుమార్, జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ఆర్.ఐ అడ్మిన్ వెంకట నారాయణ, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ ఆపరేషన్ కిరణ్, డిపిఎ సతీష్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్‌రెడ్డి రైతులతో రాజకీయం చేయద్దు : ఎమ్మెల్యే పెద్ది



ఖానాపురం, జులై 18, ప్రభాతవార్త

తెలంగాణ రైతుల పట్ల ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే రైతులపై రాజకీయం చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో మంగళవారం పోడు రైతుల పట్టాల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. అశోక్‌నగర్ బస్‌స్టాప్ నుండి రైతు వేదిక వద్దకు ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం మూడు పంటలు పండించేలా ప్రణాళికలు రూపొందిస్తుంటే కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు మాత్రం వ్యవసాయానికి మూడు గంటల కరెంటు అయితే చాలు అని ఎలా అంటాడని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో రైతులను ఎనలేని కష్టాలు పెట్టిన నాయకులు, ఇప్పుడిప్పుడే కేసిఆర్ పాలనలో అభివృద్ధి చెందుతుంటే మళ్లీ పాత రోజులు తీసుకొచ్చేలా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ రైతన్నలే ఆలోచించాలని కాంగ్రెస్ నాయకులు ఈ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏంటో మీ అందరికి తెలుసు అని నేను చేసే అభివృద్ధే ఎంటో తెలుసని పల్లె పల్లెకు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పనులలో కరెంటు కష్టాలను ఏ రైతు కూడా అంత తొందరగా మరచిపోదని అన్నారు. కేసిఆర్ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి సాగు రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎన్నో విప్లవాత్మక పథకాలను తీసుకొచ్చాడని అన్నారు. అహంకారంతో మాట్లాడిన రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అన్నారు. పోడు రైతులకు పట్టాలు అందిస్తుంటే వారి ముఖంలో కనిపించే సంతోషం అంతా ఇంతా కాదని అన్నారు. త్వరలోనే గిరిజనేతరులకు కూడా పట్టాల పంపిణి కార్యక్రమం ఉంటుందని అన్నారు. పోడు రైతులకు కూడా త్రీఫేజ్ కరెంటు మంజూరి కోసం 75 కోట్లరూపాయల నిధులు మంజూరి చేసిన మన ముఖ్యమంత్రి కేసిఆర్‌కి మనందరి తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. పాకాల సరస్సుకు గోదావరి జలాలను తీసుకొచ్చి మీ అందరి రుణం తీర్చుకున్నాని అన్నారు. మరోమారు అవకాశం ఇస్తే దబ్బీర్‌పేట పోడు భూములతో పాటు మంగళవారిపేట భూములకు కూడా పాఖాల జలాలను అందించే బాధ్యత నాదేనని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, బండి వెంకన్న, వైస్ ఎంపిపి రామసహాయం ఉమా ఉపేందర్‌రెడ్డి, అశోక్‌నగర్ సర్పంచ్ కవిత రవి, ఎంపిటిసి శంకర్‌తో పాటు సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి తొలిమెట్టు రిసోర్స్ పర్సన్‌ల శిక్షణ

### తొలిమెట్టు లక్ష్యాలను విజయవంతం చేయాలి
### ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని



ములుగు, జూలై 18, ప్రభాతవార్త : తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 19 వ తేదీ నుండి మూడు రోజుల పాటు మండల రిసోర్స్ పర్సన్‌లకు జిల్లా కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిఈఓ జి. పాణిని తెలిపారు. డీఈఓ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలోని ప్రతి మండలం నుండి ఒక్కొక్క సబ్జెక్టుకు ఇద్దరు ఉపాధ్యాయులు చొప్పున మొత్తం 54 మంది ఉపాధ్యాయులకు ఈ నెల 19 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు మూడు రోజులపాటు శిక్షణ తరగతులు ఉంటాయని అన్నారు. గత సంవత్సరం నిర్వహించిన తొలిమెట్టు కార్యక్రమం ఫలితంగా విద్యార్థుల నుండి ఆశించిన ఫలితాలు సాధించామని, ఈ విద్యా సంవత్సరం కూడా ఆగస్టు నుండి తొలిమెటు కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయుడు తప్పని సరిగా పాఠ్యాంశ బోధనలో ప్రణాళికను రూపొందించుకోవాలని, అలాగే టిఎల్ఎం తయారుచేసుకొని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన జరుగాలని ఆయన సూచించారు. బోధన సమయంలో విద్యార్థికి ఆశించినటువంటి కనీస సామర్థ్యాలు సాధన లో ఉపాధ్యాయుడు కృతార్థుడు కావాలని తెలిపారు. పాఠ్యాంశ బోధనలో ఉపాధ్యాయులు అనుసరించాల్సిన వ్యూహాలను ఉపాధ్యాయులకు అర్థమయ్యేలా శిక్షణ ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 24 వ తేదీ వరకు మండలంలోని ప్రతి ఉపాధ్యాయుడు ఏదో స్పెల్‌లో తప్పనిసరిగా శిక్షణకు హాజరుకావాలని ఆయన తెలిపారు. క్వాలిటి కో ఆర్డినేటర్, తొలిమెట్టు సమన్వయ కర్త బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల పాటు జిల్లా కేంద్రంలో మండల రిసోర్స్ పర్సన్‌లు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రిసోర్స్ పర్సన్స్ సమయానికి సంబంధిత పాఠ్యపుస్తకాలతో హాజరై ఆశించిన ఫలితాలు సాధించేలా శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని ఆయన సూచించారు.

## పిహెచ్‌సిని సందర్శించిన స్టేట్ నోడల్ అధికారి

గూడూరు, జూలై 18, ప్రభాతవార్త

మండలంలోని అయోధ్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆరోగ్య మహిళ కార్యక్రమ స్టేట్ నోడల్ అధికారి శ్రీనివాస్‌నాయక్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ పిహెచ్‌సిలో ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా మంగళవారం ఆసుపత్రిలో మహిళలకు వైద్య పరీక్షలు జరుగుతుండగా నోడల్ అధికారి సందర్శించారు. మహిళలకు వైద్య పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. కార్యక్రమం ప్రారంభించిన నాటి నుండి వైద్య పరీక్షలు చేయించుకున్న మహిళల సంఖ్యను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారిణి యమునతో మాట్లాడుతూ పలు సూచనలు చేసారు. రెఫరల్ కేసులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా ప్యారా మెడికల్ సిబ్బందికి, ఆసుపత్రి సిబ్బందికి కూడా ఆరోగ్య మహిళ కార్యక్రమానికి సంబంధించి పలు సూచనలు చేసారు.



## బాలకార్మికులను గుర్తించి బడిలో చేర్పిస్తున్న అధికారులు

### మండలంలో పర్యటిస్తున్న ప్రత్యేక బృందాలు



రఘునాథపల్లి, జూలై 18 ప్రభాతవార్త :

బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించ డానికి ప్రభుత్వం 2014లో ఆపరేషన్ ముస్కాన్ పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పోలీసుశాఖ ఈనెల 1నుంచి 31వ తేదీ వరకు ఆపరేషన్ ముస్కాన్ పేరుతో కార్యక్రమం నిర్వహిస్తుంది. అందులో భాగంగా మండలాల వారిగా ప్రత్యేక టీమ్‌ను నియమించింది. ఈనెల 1వ తేదీ నుంచే బాలకార్మికులను గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

**విస్తృతంగా తనిఖీలు..:**

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతీ డివిజన్‌లో పోలీస్‌శాఖ నుంచి ఎస్ఐతోపాటు మరో ఆరుగురు సిబ్బందితో కూడిన బృందాలను నియమించారు. ఈ బృందాలు అన్ని మండలాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇటుకబట్టీలు, దుకాణాలు, హోటళ్ళు, బట్టల దుకాణాలు, మెకానిక్ షాపులు, షోరూమ్‌లలో పనిచేస్తున్న పిల్లలే కాకుండా చెత్తసేకరించి అమ్ముకునే పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. అంతేగాకుండా బాల్య వివాహాలపై కూడా ప్రత్యేక దృష్టిపెట్టి నిర్మూలనకోసం కృషి చేస్తున్నారు.

**సత్ఫలితాలిస్తున్న కార్యక్రమం..:**

బాలకార్మికులను గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేరవేయడం, పాఠశాలల్లో చేర్పించడం ఆపరేషన్ ముస్కాన్ ప్రధాన లక్ష్యం అని బాలల పరిరక్షణ అధికారి బి.స్వప్నరాణి తెలిపారు. పోలీస్ ఇతర శాఖల సమన్వయంతో ఏటా జూలై 1 నుంచి 31వరకు ఆపరేషన్ ముస్కాన్, జనవరి 2నుంచి 31వరకు ఆపరేషన స్మైల్ పేరుతో ఈ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ఈనెల 31న జిల్లాలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించి అమలు చేసేందుకు కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. ఆపరేషన్ ముస్కాన్ టీమ్ పోలీస్, అసిస్టెంట్ లేబర్ శాఖ, ఐసీడీఎస్, ఐసీపీఎస్ శాఖల అధికారుల సమన్వయంతో ఆరుగురు సభ్యులతో మూడు టీమ్‌లను ఏర్పాటు చేశారు. నెలాఖరు వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బైగ్, నాజర్, ఆర్, యాకూబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామాల్లో విస్తృతంగా కలెక్టర్ పర్యటన



లింగాలఘణపురం, జూలై 18 ప్రభాతవార్త :

జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి లింగాలఘనపురం మండలం,సిరిపురం గ్రామంలో జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షన్-2023 పారిశుధ్య ప్రగతి కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, రెండుగుంతల మరుగుదొడ్డి, తడిచెత్త పొడిచెత్త వేరుచేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కు అందించడం తదితర పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామాల అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వాలు అనేక నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి చేస్తుందని తెలిపారు. గ్రామస్థాయిలో పక్కాగా పారిశుధ్యం నిర్వహించుటకు ప్రత్యేక అధికారులను పరిశీలకులుగా నియమించడం జరిగిందని వారు ఉదయమే గ్రామాల్లోకి వెళ్లి వారి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించి గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని ఆయన తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఇంకుడు గుంతలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా పంచాయతి అధికారి రంగాచారి, ముఖ్య ప్రణాళిక అధికారి ఇస్మాయిల్, జడ్పీ సీఈవో వసంత, స్వచ్ఛభారత్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కరుణాకర్, ఉద్యానవనశాఖ అధికారిణి లత, సంబంధిత శాఖల సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలి : డీఈవో



జఫర్‌గఢ్, జూలై 18 ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని డీఈవో కె.రాము అన్నారు. జడ్పీ ఉన్నతపాఠశాల కూనూరును జనగామ డీఈవో కె.రాము సందర్శించి తనిఖీచేశారు. ఈసందర్భంగా పాఠశాలలో అమలవుతున్న పఠనాభివృద్ధి కార్యక్రమం, మధ్యాహ్న భోజనం, సిలబస్ పూర్తి, పలు విద్యా అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ విద్యాసంవత్సరం తీసుకోవాల్సిన సహ పాఠ్యాంశాలపై, సిలబస్ పూర్తిపై ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు చేశారు. పాఠశాల సాధిస్తున్న ఫలితాల పట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని పాఠశాలకోసం కృషి చేస్తున్న గ్రామానికి చెందిన దాత పల్లె రాజిరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పర్వేజ్, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ ఎల్లాచారి, దాత రాజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులపై వివక్ష చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

## బిజెపి రాష్ట్రపార్టీ పిలుపు మేరకు కలెక్టరెట్‌ల ముందు ధర్నా పాల్గొన్న ఉమ్మడి జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు

**వరంగల్ జూలై18 ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్ కార్యాలయాల దగ్గర కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేపట్టారు. కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శేషాద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు రాష్ట్ర నాయకులు జల్లాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రకటించి అధికారం చేపట్టిన తర్వాత మాట తప్పిందని గుర్తుకు చేశారు. కెసిఆర్ నియంత పోకడతో ఏదైనా దురదృష్టకరమైన సంఘటన జరిగినప్పుడు, అకాల వర్షంతో కానీ వివిధ కారణాల వల్ల రైతులు నష్టపోయినప్పుడు భద్రత చేకూర్చే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన తిలంగాణ రాష్ట్రంలో అమలు కాలేదని అన్నారు. దాని వలన రాష్ట్రంలో రైతులు ఎంతో నష్ట పోతున్నారని రని వెంటనే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన తెలంగాణాలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముట్టడి అనంతరం పోలీసులు నాయకులను అదుపులోకి తీసుకుని సోంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి అనుగుల రాకేష్ రెడ్డి, రత్నం సతీష్ షా, కిసాన్ మోర్చా నాయకులు బైరి నాగరాజు, భైరీ శ్యాం సుందర్, ఆడెపు వెంకటేశ్వర్, చిలువేరు రవిందర్, ఒంటెల ప్రసాద్ వరంగల్ ఉమ్మడి జిల్లాల నాయకులు, రైతులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









# ఎంపీడీవో కార్యాలయానికి మెరుగులు

## వార్తకథనానికి స్పందించిన ఎంపీడీవో



**ఎల్కతుర్తి జూలై18 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం గత కొన్ని సంవత్సరాలుగా కార్యాలయం గోడలు బీటలు వారుతున్నయాని వార్తలు రాయగ వార్తకు స్పందన అభించింది ఎంపీడీవో కార్యాలలయాన్ని. జెపి కన్స్ట్రక్షన్ జూపాక ప్రవీణ్ ఆధ్వర్యంలోరి రి రిపేర్ చేస్తున్నట్లు వారు తెలిపారు ఎంపీడీవో కార్యాలయం అధికారులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కార్యాలయం బీటలు వారి బిచ్చలు పడికొంతమందికి గయాలు కాగా ప్రస్తుతము కార్యాలయాన్ని శుద్ధి చేయడం ఆనందంగా ఉందని కార్యాలయ సిబ్బంది తెలిపారు.

## పేద విద్యార్థిని విద్యార్థులకు

# నోటు పుస్తకాల పంపిణీ

**వరంగల్ జూలై18 ప్రభాతవార్త:**
వరంగల్ జిల్లా పెరిక కులసంఘం ఆధ్వర్యంలో భారత్ సేవాశ్రమ సంఘం సంపూర్ణ సహకారంతో నవసమాజ్ అప్సా సహకారంతో ఖిల వరంగల్ పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు స్కూళ్లలోని పేద విద్యార్థిని విద్యార్థిని విద్యార్థులు సుమారు రెండువేల మందికి ఐదు లక్షల పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. సామాజికవేత్త డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భారత సేవాశ్రమ సంఘ స్వామీజీ మునీశ్వరానంద పాల్గొని పిల్లకు నోట్ బుక్స్ అందజేశారు. పిల్లలకి ప్రాథమిక విద్య అనేది అత్యంత ముఖ్యమని ప్రాథమిక విద్యలో పడే పునాది పిల్లల భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుతుందని వారు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్య చేతనే విజ్ఞానమని ఆ జ్ఞానమే ప్రశ్నించు తత్వాన్ని నేర్పుతుందని తద్వారా సమాజం అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొట్టు రమేష్, ఏవీస్ స్కూలు ప్రిన్సిపాల్ అంకతి వీరస్వామి, వరంగల్ జిల్లా పెరిక కుల సంఘం ఉపాధ్యక్షులు బెడద వీరన్న, ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు అచ్చ లక్ష్మీనారాయణ, మండల ఉపాధ్యక్షులు సుంచు వీరన్న, జిల్లా కోఆర్డనేటర్ ఏసిరెడ్డి ప్రభాకర్, సంఘ సేవకురాలు దిడ్డి ధనలక్ష్మి, కళాకారులు రాజేష్ ఖన్నా, నరేష్ జీవన్. యువజన నాయకుల కందిమల్ల మహేష్, లిటిల్ మాస్టర్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి శ్రేణులకు ఎప్పుడూ అండగా ఉంటాను

## మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



**జూలై18 ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు తల్లి అనారోగ్యంతో వరంగల్ లోని ఎంజిఎం లో చికిత్స పోందుతున్నారు. ఈ విషయం తెలుసున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు మంగళవారం స్థానిక నాయకులతో కలిసి హాస్పిటల్‌కు వెళ్లి పరమార్శించారు. విషయం అడిగి తెలుసుకుని వైధ్యులతో మాట్లాడి మెరుగైన వైధ్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిలువేరు రవిందర్, మైదం వీరస్వామి, ఒంటెల ప్రసాద్, ఇనుముల అరుణ్, కుసుమ శ్రీను, క్యాతం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మూడు పంటలు కావాలా మూడు గంటలు కావాలా

## ప్రతి పక్షాల పార్టీలు మోసపూరిత మాటలు ప్రజలు నమ్మరు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

**వరంగల్, జూలై18 ప్రభాతవార్త:**
మూడు పంటలు కావాలా మూడు గంటలు కావాలా మతాల మాటలు కావాలో తెలంగాణ ప్రజలు తెల్చుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో పలు అభివృద్ధి పనులు ప్రాంబంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లాంటి దుష్ట శక్తులు పన్ని వచ్చినా రైతులను కాపాడుకునే నాయకుడు కెసిఆర్ ఇది రైతు రాజ్యమని అన్నారు. కమలాపూర్. కనిపర్తి, దేశ్రాజపలిలన, శంబునిపల్లి గ్రామాల క్లస్టర్లలో రాష్ట్రంలో విద్యుత్ సరపరాపై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కేంద్రంలో నింసన వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో రైతే రాజుగా ఉంటారని ఆలో చించాలాన్నారు.

రైతులందరు రాత్రులంత కరెంట్ కోసం పడిగాపులు గాసిన రోజులు చూశామని, తెలంగాణ ఉద్యమమే కరెంట్ మీద పుట్టిందని, రైతులను కాల్చి చంపింది చంద్రబాబు నాయుడు కాదా అని ప్రశ్నించారు.

2001న కరెంట్ కోసం ఉద్యమం ఎత్తుకున్నది కె.సి.ఆర్ కాదా అని, రెవంత్ రెడ్డి అన్న మూడు గంటల కరెంట్ కావాలా మత పిచ్చి లేపే బిజెపి ప్రభుత్వం కావాలా మూడు పంటల ప్రభుత్వం కావాలా తెల్చుకోండని అన్నారు.

కాలేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా హుజురాబాద్ నియోజకవర్గనికి అక్ష 17 వెల ఎకరాలకు నిరందిస్తున్న వ్యక్తి కేసిఆర్ అని రైతు భీమా, రైతు బందు, 24 ఉచిత కరెంట్ తో, ఆసరా పెన్షన్, ఇతర పథకాలతో తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసకుపోతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కి మరోసారి అవకాశం ఇవ్వాలని అన్నారు. కౌశిక్ రెడ్డి మాటలతో ఎదో కులాన్ని దుశించినట్లు మాట్లాడుతున్నారని, కానీ ఎన్ని ఏమోనా బి.ఆర్.ఎస్ జెండా హుజురాబాద్ లో ఎగురావేస్తామన్నారు. చిల్లరగా సోషల్ మీడియా లో ఇష్టనుశారంగా వ్యవహారిస్తున్నారని, హుజుదాబాద్ లో కాంగ్రెస్, బిజెపి పార్టీలు సర్వే చేస్లే కౌశిక్ గెలుస్తాడని జీర్ణించుకోలేక పోతున్నారని అందుకే దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు. నాకు ఇక్య చాన్స్ ఇవ్వండి మీ అభి వృద్ది నేను చేసి చూపిస్త నా బాధ్యత అని హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలను కోరారు.





# కెయుసి ఇన్స్‌పెక్టర్‌గా ఎం.అబ్బయ్య



**వరంగల్ క్రైం జూలై18 ప్రభాతవార్త:**
కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్‌పెక్టర్‌గా ఎం.అబ్బయ్యను నియమిస్తూ వరంగల్ పోలీస్ కమీషన్ ఎవి.రంగనాథ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల దృష్ట్యా సాదారణ బదిలీల్లో బాగంగా నియామకం జరిగిందని సిఐ ఎం.అబ్బయ్య గతంలో ఖమ్మం జిల్లాలో విధులు నిర్వమించినట్లు పోలీస్ వర్గాలు తెలాపాయి.

జనగామ వార్త

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ వాల్‌పోస్టర్ గోడపత్రికను అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 16ప్రాతమిక ఆరోగ్యకేంద్రాలు, 104హెల్త్ సబ్‌సెంటర్ల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు, జూనియర్ కాలేజీలు, పాలిటెక్నిక్ కాలేజీలు, వొకేషనల్ కాలేజీలలో చదువుతున్న సుమారు 1,13,142మంది విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఉచితంగా పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతీ ఆరు నెలలకు ఒకసారి ఈ



మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. నులిపురుగుల నివారణ కోసం గ్రామస్థాయిలో పూర్తిప్రచారం నిర్వహించి అవగాహన కల్పించాలని అందుకోసం స్త్రీ శిశు సంక్షేమశాఖ, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ శాఖ, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల యాజమాన్యాలు తదితర సంస్థలు సమిష్టిగా కృషిచేయాలని సూచించారు. ఈనెల 20వ తేదీన మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆరోజు అందని వారికి మరో దఫా 27, జూలై 2023రోజున కూడా మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి వైద్యాధికారి డాక్టర్ రవీందర్, డాక్టర్ భాస్కర్, డాక్టర్ అశోక్‌కుమార్, సిహెచ్.జైపాల్‌రెడ్డి, రవీందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏకె మన్సూరి తదితరులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ

*కొడకండ్ల, జూలై 18 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 80మంది విద్యార్థులకు మంగళవారం వాసవి క్లబ్ వరంగల్ ఆధ్వర్యంలో 8వేల రూపాయల విలువగల నోట్‌బుక్స్‌ను ప్రతీ విద్యార్థికి ఉచితంగా బుక్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోర్నం ప్రభాకర్ మాట్లాడుతూ వరంగల్ వాసవిక్లబ్ వారు గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రతీ విద్యార్థికి ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ చేయడం చాలా అభినందనీయమని, వారికి మా పాఠశాల విద్యార్థుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీపీఎస్ రద్దుచేయాలి

*పాలకుర్తి, జూలై 18 ప్రభాతవార్త :*



ప్రభుత్వ ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరణ చేయాలని ఐక్య ఉపాధ్యాయ పోరాట సంఘం మండల బృందం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. మంగళవారం మండలకేంద్రంలో యుఎస్‌పీసీ ఆద్వర్యంలో ఈనెల 19న మండలకేంద్రంలో తలపెట్టిన బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది. ర్యాలీలో ఉపాధ్యాయులు ముఖ్యంగా సీపీఎస్ ఉపాధ్యాయులు తప్పనిసరిగా పాల్గొని పోరాటానికి మద్దతు తెలుపాలని సభ్యులు కోరారు. యుఎస్‌పీసీ జిల్లా బాధ్యులు ఇమ్మడి అశోక్, టి.హేమలత చిక్కుడు శ్రీనివాస్, ఎండి.షరీఫ్, చిదురాల శ్రీనివాస్, వీరమల్ల బాబయ్య, చిదురాల రమేష్, సూర్యప్రకాస్, డి.వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాస్, కమలాకర్‌రెడ్డి, యాదగిరి, యాకయ్య పాల్గొన్నారు.

## రైతు సమన్వయ సమితి మండల ఇన్‌చార్జి కోఆర్డినేటర్‌గా తోట వెంకన్న

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 18 ప్రభాతవార్త :*



రైతు సమన్వయ సమితి స్టేషన్‌ఘన్‌పూర్ మండల ఇన్‌చార్జి కోఆర్డినేటర్‌గా రంగరాయ గూడెం గ్రామానికిచెందిన తోట వెంకన్నను ఎమ్మెల్యే రాజయ్య నియమించారు. ఈసందర్భంగా మంగళవారం వెంకన్న మాట్లాడుతూ రైతుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ప్రభుత్వం నుంచి రైతులకు అందాల్సిన సంక్షేమ పథకాలు వారికి అందేలా తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో తనకు ఈ పదవి అప్పగించిన ఎమ్మెల్యేకు, సహకరించిన ప్రతీ ఒక్కరికి వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేదకుటుంబానికి ఎల్‌ఓసీ అందజేత

*బచ్చన్నపేట, జూలై 18 ప్రభాతవార్త :*



మండలంలోని దబ్బుగుంట పల్లి గ్రామానికిచెందిన లింగాల బాల్‌రెడ్డి సతీమణి బుచ్చమ్మకు బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ వెంటనే స్పందించి రూ.2.50లక్షలు మంజూరు చేయించి ఎల్‌ఓసీ మంజూరు పత్రాన్ని బాధితురాలి కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మల్గ సిద్దిరాములు, వేముల లక్ష్మణ్‌గౌడ్, కందుల జనార్దన్, పాలకొల్లు పరమేశ్వర్‌రెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షులు తాటికొండ రామాంజనేయులు, వేముల సంపత్, సోమయ్య, మల్లయ్య, నర్సయ్య, సత్తయ్య, రాజిరెడ్డి, యాదగిరి, ఉదయ్, వేణు, అజయ్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లుతున్న ఆర్డీవో కృష్ణవేణికి ఘనంగా సన్మానం

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 18 ప్రభాతవార్త :*



స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆర్డీవో కృష్ణవేణి నర్సంపేటకు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఆర్డీవో కార్యాలయం, అలాగే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్ ఘన్‌పూర్ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఆర్డీవోకు పూలబోకే అందచేసి శాలువాతో ఘనంగా సన్మానించి షీల్డ్ అందచేశారు. తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, దేవాసింగ్, పాల్‌సింగ్, ఆర్ఐలు అర్జున్, రవీందర్, ఆర్డీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీని బొందపెట్టడం ఖాయం

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 18 ప్రభాతవార్త :*



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని బొందపెట్టడం ఖాయమని వరంగల్ జిల్లా పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలిపాక సతీష్ అన్నారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలో సతీష్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాజయ్య, రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీని బొందపెడతారని కాంగ్రెస్ పార్టీ నాయకులను రాళ్లతో కొట్టండి అని విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాజకీయ బిక్షపెడితేనే రాజయ్య ఎమ్మెల్యే అయ్యారని, కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ ఇవ్వకపోతే బీఆర్ఎస్ పార్టీ ఎక్కడిదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రాజయ్యను నియోజకవర్గ ప్రజలు రాళ్లతో కొట్టే రోజులు దగ్గరపడ్డాయని ఎద్దేవా చేశారు. రైతులకు 24గంటల త్రీ ఫేజ్ కరెంటు ఇస్తున్నారా ఏ సబ్‌స్టేషన్ వెళ్లి అడిగినా తెలుస్తుందని, ఇవ్వనట్లయితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా.. బహిరంగ చర్చకు సిద్దమా అని ప్రశ్నించారు. సమావేశంలో పాక్స్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి, పోలెపల్లి సంపత్‌రెడ్డి, బీసీసెల్ జిల్లా కోఆర్డినేటర్ కోలా శ్రీనివాస్, పాల్గొన్నారు.

## సమ్మె డిమాండ్ల పరిష్కారం కోసం జేఏసీ నేతలను చర్చలకు పిలవాలి

*పాలకుర్తి, జూలై 18 ప్రభాతవార్త :*
జీపీ ఉద్యోగుల సమ్మె డిమాండ్ల పరిష్కారం కోసం జేఏసీ నేతలను ప్రభుత్వం చర్చకు పిలవాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని మండలాల గ్రామ పంచాయతీ సిబ్బంది పాలకుర్తి చౌరస్తా నుంచి మంత్రిగారి క్యాంపు ఆఫీసు వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లారు. మంత్రికి ఇచ్చే వినతిపత్రాన్ని మంత్రి క్యాంపు ప్రధాన గేటుకు జేఏసీ నేతలతో పాటు జీపీ ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం ముగింపు సభకు జీపీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న అధ్యక్షత వహించగా జేఏసీ జిల్లా చైర్మన్ రాజు పాల్గొని మాట్లాడారు.

# ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తుదారుల ఫారాలు మాయం..!

*చిల్పూర్, జూలై 18 ప్రభాతవార్త :*
చిల్పూర్ ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తుదారులు సర్టిఫికెట్లకోసం దరఖాస్తు చేసుకున్న ఫారాలు మాయమవుతున్నాయని సంబంధిత దరఖాస్తుదారులు లబోదిబో మంటున్నారు. ఇది అధికారుల కొరతా లేక వారి నిర్లక్ష్యమా అనేది సందిగ్ధత నెలకొంది. ఈసందర్భంగా సీపీఎం పార్టీ చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలని చిన్న మండలాలను ఏర్పాటు చేస్తే ఎమ్మార్వో కార్యాలయంలో అధికారుల కొరతా లేక అధికారుల నిర్లక్ష్య వైఖరినో తెలియని పరిస్థితి నెలకొందని, మంగళవారం ఒక్క గంటలో అక్కడ ఉన్న ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటే ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్న చందగా ఉందని విమర్శించారు. మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన స్టడీ సర్టిఫికెట్ దరఖాస్తు ఫారాలను ఎమ్మార్వో కార్యాలయంలోకి పోగానే అక్కడ ఉన్న అధికారులు,సిబ్బంది ఫామ్స్ చూసి ఆర్ఐ రూమ్‌లో పెట్టమని చెబుతున్నారని, మరుసటిరోజు రమ్మని చెబితే రెండురోజులకు పోయే సరికి సర్టిఫికెట్లు లేవని, మరో రెండురోజుల తరువాత రండి ఫామ్స్ వెతుకుతామని చెబుతున్నారని ఆరోపించారు. దరఖాస్తు చేసిన ఫారాలకోసం ఆఫీసు చుట్టు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని, ఒకరు తన కుమార్తెకు ఆదాయం సర్టిఫికెట్‌కోసం ఈనెల 6వ తేదీన దరఖాస్తు ఫామ్‌ను ఎమ్మార్వో కార్యాలయంలో ఇచ్చి మూడునాలుగు రోజులనుంచి తిరిగినా కాలేజీ కౌన్సిలింగ్ ఉందని ఈరోజు వెళ్లి అడిగితే కంప్యూటర్ ఆపరేటర్‌ను సంప్రదిస్తే ఆర్ఐ రూమ్‌లో ఉన్నాయో చూసుకోండని చెప్పగా ఎంత వెతికినా దొరకడం లేదని, భారీ వర్షం కురుస్తున్నందున మరలా అప్లికెషన్ తెమ్మంటే వర్షంలో ఫత్తేపూర్ గ్రామ మీసేవకు వెళ్లి తేవాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న ఫారం భద్రంగా లేకపోతే కార్యాలయ పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థమవుతుందని రమేష్ వాపోయారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకుని దరఖాస్తు చేసుకున్న వారికి సరైన సమయంలో సర్టిఫికెట్లు అందించాలని తెలిపారు.

# ఓటరుజాబితా సవరణ, నమోదు తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని 21మంది అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్, 21 అసిస్టెంట్ ఎలక్ట్రోల్ ఆఫీసర్స్‌కు రెండవ దశ సమ్మరీ రివిజన్ 20-23 ఓటరు జాబితా సవరణ, నమోదు తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ తరగతులు మంగళవారం డిస్ట్రిక్ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ ద్వారా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. ఈ శిక్షణ తీసుకున్న అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్‌లు బూత్‌లెవల్ ఆఫీసరన్స, బూత్ లెవల్ సూపర్‌వైజర్స్‌కు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. రెండవ సమ్మరి రివిజన్ 20-23, ఓటరుజాబితా తయారు చేయాలని,



సవరణలు ఏమైనా ఉంటే సరిచూడాలని, ఖచ్చితమైన ఆధారాలు సమాచారం ప్రకారం సవరణ చేయాలని, 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, చనిపోయిన వారి వివరాల మరణ ధ్రువీకరణ పత్రం ఆధారంగా తొలగించాలని, గరుడ (బీఎల్‌ఓ) యాప్‌లో వివరాలు నమోదు ప్రక్రియ సరిచూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌళిక వసతుల సౌకర్యాలు తనిఖీ చేయాలన్నారు. రివిజన్ ప్రక్రియ బూత్ లెవల్ అధికారులు ముఖ్యపాత్ర వహించాలని, ఓటరు జాబితాను నవీకరించడం శుద్ధిచేయడం కోసం వారికి కేటాయించిన ప్రాంతానికి సంబంధించిన వాస్తవ విషయాల ద్వారా క్షేత్రస్థాయి సమాచారం సేకరించి పొందుపరచడంలో కీలకపాత్ర వహించాలని అన్నారు. తద్వారా స్పష్టమైన ఓటరు జాబితా సిద్ధం చేయబడుతుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్, ఎన్నికల పర్యవేక్షకుడు ఏతెశం అలీ, డిప్యూటీ తహసీల్దార్ శంకర్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ వద్దన్న వాళ్లకు రాజకీయ సమాధే

**- ఎమ్మెల్యే డా.రాజయ్య**



లింగాలఘణపురం, జూలై 18 ప్రభాతవార్త :

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయానికి ఇస్తున్న ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన రైతు వ్యతిరేక వివాదాస్పద వ్యాఖ్యలపై రైతుల్లో చర్చ జరగాలని ఉద్దేశంతో రైతువేదికల వద్ద రైతుమావేశాలు నిర్వహించాలని బీఆర్ఎస్ ఆపర్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం మండలంలోని కఉందారం గ్రామంలోని రైతువేదిక వద్ద నిర్వహించిన రైతు సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా కుందారం రైతువేదికలో నిర్వహించిన రైతు సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడుగంటల కరెంటు వద్దు ఇస్తున్న 24గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్‌నే కొనసాగించాలని రైతులతో తీర్మాణం చేయించి ఆమోదించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ రైతన్నలకు మూడుగంటల విద్యుత్ చాలన్న కాంగ్రెస్ విధానంపై రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో రైతుల్లో చర్చ జరగాలని, ఇదే అంశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకవెళ్లాలని కోరారు. కాంగ్రెస్‌పార్టీకి కరెంట్‌పై మాట్లాడే నైతిక హక్కులేదని, ఇప్పటికైనా కాంగ్రెస్‌నాయకులు రేవంత్‌రెడ్డితో సహా బేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లోకి రానివ్వద్దని, రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పిన తరువాతనే గ్రామాలకు రావాలని అన్నారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎక్కడైనా 24గంటలు ఉచిత కరెంటు అమలవుతున్నదా కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీపీ, మండలపార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మార్కెట్ చైర్మన్, పీఏసీఎస్ చైర్‌పర్సన్, దేవాలయ చైర్మన్, నియోజకవర్గ కోఆర్డినేటర్లు, మండల కోఆర్డినేటర్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ వద్దన్నవాళ్లకు రాజకీయసమాధి తప్పదు

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

జఫర్‌గడ్, జూలై 18 ప్రభాతవార్త :

ఉచిత విద్యుత్ వద్దన్న రాజకీయ పార్టీలకు సమాధి తప్పదని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ వ్యవసాయానికి ఇస్తున్న ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన రైతు వ్యతిరేక వివాదాస్పద వ్యాఖ్యలపై కూనూరు రైతువేదికలో నిర్వహించబడిన రైతు సమావేశం నందు మూడుగంటల కరెంటు వద్దు ఇస్తున్న 24గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్‌నే కొనసాగించాలని రైతులతో తీర్మాణం చేయించి ఆమోదించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ రైతన్నలకు మూడుగంటల విద్యుత్ చాలన్న కాంగ్రెస్ విధానంపై రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో రైతుల్లో



చర్చ జరగాలని, ఇదే అంశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకవెళ్లాలని కోరారు. కాంగ్రెస్‌పార్టీకి కరెంట్‌పై మాట్లాడే నైతిక హక్కులేదని, ఇప్పటికైనా కాంగ్రెస్‌నాయకులు రేవంత్‌రెడ్డితో సహా బేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లోకి రానివ్వద్దని, రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పిన తరువాతనే గ్రామాలకు రావాలని అన్నారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎక్కడైనా 24గంటలు ఉచిత కరెంటు అమలవుతున్నదా కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ కడారి శంకర్, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీ రడపాక సుదర్శన్, పార్టీ మండల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, గ్రామసర్పంచ్ కుమార్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

# రాష్ట్రంలో రుణమాఫీ, ఫసల్‌బీమా అమలుచేయాలి

జనగామ టౌన్, జూలై 18 ప్రభాతవార్త :



కిసాన్‌మోర్చ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఒకలక్షరూపాయల రుణమాఫీ, పసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలుపర్చాలని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దీక్షలో భాగంగా జనగామ జిల్లాకేంద్రంలో దీక్షచేపట్టినట్లు జనగామ జిల్లా కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షులు సోమిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష అనంతరం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడరమేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసన, కిసాన్‌మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సరికొండ విజయ భాస్కర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పులిగిల్ల చంద్రయ్య, బీజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ప్రజ్ఞాపూర్ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడుగా మునిగెరవి

జనగామ టౌన్, జూలై 18 ప్రభాతవార్త :



జనగామ మున్సిపల్ డ్రైవర్స్ యూనియన్ ఏకగ్రీవ ఎన్నికలు జనగామ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో యూనియన్ గౌరవ అధ్యక్షులుగా పానుగంటి ప్రవీణ్‌కుమార్, అధ్యక్షులుగా మునిగె రవి, ప్రధాన కార్యదర్శిగా మసిరాజు, ఉపాధ్యక్షుడుగా కె.నాగరాజు, కోశాధికారిగా భాషుపాక ప్రేమ్, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా సుధాకర్, ముఖ్య సలహాదారులుగా తిప్పారపు రవి, గురపోయిన రమేష్, కార్యనిర్వాహక అధపృక్షులుగా సునబోయిన ఆంజనేయులు ను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా నూతన కమిటీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, మున్సిపల్ కమిషనర్ రజిత, వైస్‌చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్ పాండులను మర్యాదపూర్వకంగా కలువగా వారు నూతన కమిటీని అభినందించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, పానుగంటి మల్లయ్య, మహేందర్, చిన్న, బొట్లనాగరాజు పాల్గొన్నారు.

# యువకుడి అంతిమ దహనసంస్కారాలకు సాయం

జనగామ టౌన్, జూలై 18 ప్రభాతవార్త :

జనగామ రైల్వేస్టేషన్ సమీపంలో జరిగిన రైలు ప్రమాదంలో ఆర్యవైశ్యపేద యువకుడు మృతిచెందగా అతని అంతిమ దహనసంస్కారాలకు సహాయం అందచేసినట్లు జనగామ ఆర్యవైశ్యుడు జైన రమేష్ తెలిపారు. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం..భువనగిరి వాస్తవ్యుడైన వైశ్య యువకుడు కాపర్తి మురళి(42) రైల్వేలో తినుబండారాలు అమ్ముకునేవాడని రైలు ప్రమాదంలో మృతిచెందగా అతని దహన సంస్కారాల చేయడం కోసం రైల్వే పోలీసులు వైశ్యసంఘంకు సమాచారం అందించగా వారు తెలిపిన పది నిముషాల వ్యవధిలోనే దహన సంస్కారాలకు అయ్యే రూ.9వేలను అందించి వైశ్యులు వారి ఐక్యతను దాతృత్వాన్ని చాటుకున్నట్లు తెలిపారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# నిర్లక్ష్యపు నీడలో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల

**-శానిటైజేషన్‌పై చిన్న చూపు**

**-విద్యార్థులు పడుకునే గదులు అపరిశుభ్రతకు నెలవు**

**-కంటి సంబంధ ఇన్‌స్పెక్షన్‌తో విద్యార్థులు అవస్థలు**

*ములుగు జిల్లా ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు మెరుగైన విద్య అందాలన్నదే లక్ష్యంగా కోట్ల రూపాయల వ్యయంతో తెలంగాణ గిరిజన సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలు బీజం వేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే దిశగా గిరిజనులు తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా ఎదుగుతారన్న సంకల్పంతో గిరిజన సంక్షేమ వసతి గృహాలలో చేర్పిస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యం గొప్పదే అయిన అందుకు విరుద్ధంగా ములుగు మండల కేంద్రం



ఇంచర్ల గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల నిలుస్తుంది. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ, సీజనల్ వ్యాధులు విస్తృతంగా ఇచ్చిందే ఈ తరుణంలో క్షణం అప్రమత్తతతో ఉండాల్సిన ప్రిన్సిపాల్, వార్డెన్ అందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. షెడ్యూల్ ప్రకారం పిల్లలకు సరైన మెనూ పాటించకుండా వ్యవహరిస్తున్నారని, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. డైనింగ్ హాల్ అపరిశుభ్రతతో దర్శనమిస్తూ, ఈగలు, దోమలతో డైనింగ్ హాల్ పరిసర ప్రాంతం మొత్తం ఊడా అపరిశుభ్రత వాతావరణం నెలకొనడంతో విద్యార్థులు ఆరుబయట టిఫిన్, భోజనం చేస్తున్న దృశ్యాలు ఇక్కడ ప్రతిరోజు కనబడుతున్నాయి. గత కొద్ది రోజుల నుండి పాఠశాల, కళాశాలలోని కంటి సంబంధిత ఇన్‌స్పెక్షన్‌తో కొంతమంది విద్యార్థులు బాధపడుతున్నట్లు తెలుస్తోంది. సోలార్ సిస్టంను, ఫర్నిచర్‌ను కూడా నిర్లక్ష్యంగా వదిలేశారు. ఈ క్రమంలో సోలార్ సిస్టం ధ్వంసం అయిందని తెలుస్తోంది. జిల్లా కేంద్రానికి అతి దగ్గరలో ఉన్న ఈ పాఠశాలపై జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకుని విద్యార్థులకు మెరుగైన వసతులతోపాటు, పరిసరాల పరిశుభ్రత పాటించే దిశగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

*భానాపురం, జూలై 18, ప్రభాతవార్త*

మండలంలోని బుదరావుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సంపేట మహబూబాబాద్ ప్రధాన రహదారిపై మంగళవారం టిఆర్ఎస్ పాలనలో రైతులు అత్యంత మోసపోతున్నారని నిరసనతో ధర్నా నిర్వహించి కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ రైతులపై ఎనలేని ప్రేమ వలకపోస్తున్న గులాబీనాయకులు తరుగు పేరుతో క్వింటాకు ఐదు నుంచి పది కిలోల వద్దు తరుగు తీసినపుడు మీరందరు ఎటు పోయారని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్నా రుణమాఫీ చేయకుండా ఏం చేస్తున్నారని అన్నారు. గిట్టుబాటు ధర అడిగితే రైతులకు బేడీలు వేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. ధరణి పేరుతో రాత్రికి రాత్రే భూములు కబ్జా చేసి భద్రత లేకుండా చేశారని అన్నారు. ఉచిత కరెంట్ మీద రాజకీయం చేయడానికి మీ ఇళ్ల వద్దకు వస్తున్నారని ప్రజలందరు జాగ్రత్తగా ఉండాలని ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారో ప్రశ్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు హరిబాబుతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేతాజీ నగర్‌లో శీత్లా పండుగ వేడుకలు

*గోవిందరావుపేట ప్రభాతవార్త:*



మండలంలోని పసర పంచాయతీ పరిధిలోని నేతాజీ నగర్ గ్రామంలో మంగళవారం బంజారా కులదైవమైన శీత్ల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని, పశువులు జీవాలు మనుషులు అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యంగా ఉండాలని, గ్రామంలోని ప్రతి ఇల్లు పిల్లపాపలతో ధన లాభంతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, మహిళలు ఎంతో పవిత్రం ఈ పండుగను జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం ఈ మాసంలో తాతల కాలం నుండి అనాదిగా వస్తున్న ఆచారం అని, దానిని తూచా తప్పకుండా పాటిస్తున్నామని నేతాజీ నగర్ గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో పీడ పిశాచం ఉండకుండా కాపాడాలని గ్రామదేవతలను కోరుకున్నారు. కొబ్బరికాయలు, ధూపదీప నైవేద్యాలతో ఆరగింపు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామకుల పెద్ద నాయక్, మూడు సుగుణ నాయక్, వార్డు సభ్యురాలు అన్నపూర్ణ పున్నమి చందర్, కుర్ర శ్రీను, మూడు మగ్గిత్తియా, కుర్ర రమేష్, పులి సింగ్, మహిళలు, పిల్లలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభ్యుదయ కాలనీ ఇళ్లల్లోకి వరద నీరు

*గోవిందరావుపేట ప్రభాతవార్త:*

మండలంలోని పసర పంచాయతీ అభ్యుదయ కాలనీలోకి మంగళవారం ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరింది. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో వరదలు ఉధృతి పెరిగింది. అభ్యుదయకాలనీలో సైడ్ డ్రైన్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల వరద నీరు ఇళ్లకి ప్రవేశిస్తుందని కాలనీవాసులు తెలుపుతున్నారు. అసలే వర్షాకాలం వరద నీరు ఇంట్లోకి రావడం వల్ల పాములు, కప్పలు, విషపురుగులు వస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి వరద నీరు బయటకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. 12వ వార్డులో మక్కపల్లి లింగయ్య ఇంటివద్ద వరద పరిస్థితి విపరీతంగా ఉందని, ఇళ్లల్లోకి నీరు రావడం వల్ల ఇల్లు కుంగిపోయి ఆందోళన చెందాల్సి వస్తుందని తెలిపారు. మరో రెండు మూడు రోజులు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ తెలుపుతున్నందున అధికారులు వెంటనే స్పందించి తమను రక్షించాలని వారు కోరారు.

## మరో రెండు రోజులు భారీ వర్షాలు

*ప్రభాతవార్త- హన్మకొండ:*



తెలంగాణలో రెండు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురవనున్నాయి. నైరుతి రుతుపవనాల నేపథ్యంలో వాతావరణ శాఖ ఉత్తర తెలంగాణకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే దక్షిణ తెలంగాణ వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారి చేసింది. 21 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, జగిత్యాల, జిల్లాల్లో రాత్రి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని, వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారి చేసింది. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

*ప్రభాతవార్త-హన్మకొండ:*

మండలంలోని హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఈప్రాంత ప్రజలు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాధారణ ప్రసవాలు పెంచాలన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పురుషుల కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరాన్ని సందర్శించి కుటుంబ నియంత్రణలో పురుషులు ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డా.బి.సాంబశివరావు, డిప్యూటి డి.యంహెచ్‌వో డా.యాకుబ్‌పాషా, డీఎస్‌వో డా.వాణి, డా.విజయ, సీహెచ్‌వో మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు లక్ష్య సాధనపైనే దృష్టి పెట్టాలి

**- ఇంపాక్ట్ ట్రైనర్ యేకుల సత్యనారాయణ**

*పర్వతగిరి, జూలై 18, ప్రభాతవార్త*

విద్యార్థులు లక్ష్య సాధన మీదే దృష్టి పెట్టాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు ఇంపాక్ట్ ట్రైనర్ యేకుల సత్యనారాయణ హ్యూమన్ రైట్స్ అన్నారు. పర్వతగిరి కస్తూర్బా గాంధీబ ఆలిక విద్యాలయంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక స్థిరమైన లక్ష్యాన్ని ఎర్పరుచుకొని ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని, విద్యార్థి దశలో ఎదురయ్యే సమస్యలను సవాళ్లను అవగాహనతో, ఆత్మవిశ్వాసంతో అధిగమిస్తూ జీవితంలో ముందుకు పోవాలని అన్నారు. విద్యార్థినులు సోషల్‌మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని సూచిస్తూ తగు జాగ్రత్తలు చెప్పారు. నిజ జీవితంలో గొప్పగా స్థిరపడడమే అసలైన విజయమం అని విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియా, సల్మా సమాచార హక్కు రక్షణ చట్టం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ చెట్టబోయిన విద్యాసాగర్, హ్యూమన్ రైట్స్ కమిటీ పర్వతగిర ఇంచార్జి గారే జయరాజ్, బుగ్గ కల్పన, హ్యూమన్ రైట్స్, రాహుల్ కేజిబివి సీఆర్టీలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సీతాపండుగ వేడుకలు

*నర్సంపేట, జూలై 18, ప్రభాతవార్త*

సీత్లాభవాణి పర్వదిన వేడుకలు గిరిజనులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ మేరకు నర్సంపేట పట్టణంలో లంబాడ గిరిజనులు తమ యొక్క ఆచార సంప్రదాయాలను సంస్కృతి ఉట్టి పడేలా ఈ వేడుకలు నిర్వహించారు. తండా సరిహద్దుల్లోకి వెళ్లి సీత్లాభవాణిని ప్రతిష్ఠింప చేసి మొక్కులు చెల్లించారు. పాడిపంటలు కుటుబ సభ్యులంతా చల్లంగా ఉండాలంటూ వేడుకున్నారు. సీత్లా భవానికి కోళ్ల మేకలు బలి ఇచ్చి ఆప్రాంతంలో పశువులను దాటించారు. అలాగే మహిళలు భోనాలతో తరలివచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేట సేవాలాల్ ఉత్సవ కమిటీ నాయకులు డాక్టర్ ఉదయ్‌సింగ్ మాట్లాడుతూ సాంస్కృతి సంప్రదాయాలకు సీత్లాభవాణి వేడుకలు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. తరతరాల నుండి వస్తున్నటువంటి ఈ వేడుకలను కాపాడుకుంటూ రానున్న రోజుల్లో మరింత వైభవంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగోతు భద్రయ్య, వాసునాయక్, జేతురామ్‌నాయక్, అమ్మనాయక్, శ్యామ్‌సింగ్, చందర్‌సింగ్, వీరన్న భద్రు, స్వామి, కీర్యా, కిరణ్, పూలాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## తాగుడుకు బానిసై ఒకరు మృతి

*రాయపర్తి, జూలై 18, ప్రభాతవార్త*

మండలంలోని జయరాంతండా శివారు సూక్యతండాలో తాగుడుకు బానిసై ఒకరు మృతిచెందిన సంఘటన నెలకొంది. వివరాల్లోకి వెళితే సోమవారం సాయంత్రం గుగులోతు అమ్ము(60) మద్యం తాగి తిండి తనక నిద్ర మత్తులో చనిపోయాడు. తన భార్య గుగులోతు కలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ విజయ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రెడ్యాకు తప్పని నిరసన సెగ

-మొన్న కందికొండ, నిన్న మొగిలిచర్ల, నేడు బాలుతండా-పోలీస్ బందోబస్తుతో రెడ్యా పర్యటన
-ఎలక్షన్ వచ్చినప్పుడే రెడ్యాకు ప్రజలు గుర్తుకోస్తారా-గో బ్యాక్ రెడ్యా.. మీ సేవలు మాకు చాలు

కురవి, జూలై18, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గంలో గత వారంరోజుల నుండి రెడ్యానాయక్ పర్యటన నిర్వహిస్తున్న నేపథ్యంలో అడుగడుగునా నిరసన నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. రెడ్యానాయక్ కురవి మండలంలో జూలై10 నుండి యాత్ర ప్రారంభించిన నాటి నుండి కందికొండలో గ్రామీణ ప్రజలు, మహిళల నుండి తమకు కళ్యాణలక్ష్మి, పెన్షన్‌లు ఇప్పించడం లేదంటూ నిరసనకు దిగారు. అదేవిధంగా 12న నేరడ శివారు చీమ్లతండాలో సంక్షేమ పథకాలు తమకు అందడం లేదని వారు నిరసన వ్యక్తం చేశారు. 13న మొగిలిచర్లలో నిరసన నేడు బాలుతండా దాకా కొనసాగింది. ఈ నేపథ్యంలో దేవుడు వరమిచ్చినా పూజారి వరం ఇవ్వలేదంటూ తమ సమస్యలు పరిష్కరించండని రెడ్యానాయక్ అనుచరులకు చెప్పినప్పటికీ తమ సమస్యలను పట్టించుకోలేదని, రెడ్యానాయక్ ఇంటికి వెళ్లినా తమను గంటలతరబడి వెయిట్‌చేపించి ఎవరు పట్టించుకోకపోవడంతో చేసేదేమి లేక



తిరుగుప్రయాణం చేయాల్సి వస్తుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను పరిష్కరించాల్సిన నాయకుడే తమ సమస్యను పట్టించుకోకపోవడంతో తమ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను తమ గ్రామాలు అభివృద్ధి చెందడం లేదని, సమస్యలను మీ అనుచరులు పట్టించుకోవడం లేదని మీ పర్యటన సందర్భంగా సమస్యలు చెపుదామని వస్తే పర్యటనకు అడ్డువస్తున్నారని అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. మా గ్రామానికి వచ్చిన నాయకునికి సమస్యలు చెపుతామని వస్తే అడ్డుకుంటున్నారని తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు వాపోతున్నారు. ఆయా గ్రామాల్లో తమ గ్రామాన్ని ఏం అభివృద్ధి చేశారని పెన్షన్‌లు, డబుల్‌బెడ్‌రూం ఇల్లు, పలు సంక్షేమ పథకాలు రెడ్యానాయక్ అనుచరులకే తప్పా మాకు అందడంలేదని వాపోతున్నారు. రెడ్యానాయక్ తమ గ్రామంలో అభివృద్ధిచేస్తే మేము ఎందుకు అడ్డుకుంటామన్నారు. పోలీసుల బందోబస్తు నడుమ ప్రచారం కొనసాగించాల్సిన అవసరం ఎముందని తమ సమస్యలు పరిష్కరిస్తే తామే ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు నిరాజనాలు పడుతాం కదా అని అంటున్నారు. తమ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు సమస్యలు చెపుతామంటే పోలీసులు అడ్డుకుంటున్నారని మరి మా సమస్యను ఎవరికి చెప్పాలని వారు వాపోతున్నారు. గ్రామీణ సమస్యలు పరిష్కరిస్తే గ్రామస్థులు ఎందుకు అడ్డుకుంటారని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రెడ్యానాయక్ పర్యటనలో ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో అక్కడి ప్రజలను పిలిచి వారి సమస్యలను పరిష్కరిస్తే ఇలాంటి నిరసనసెగలు ఉండవని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# మళ్లీ సిఎం కేసీఆరే: ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి, జూలై18, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, డోర్నకల్‌లో మళ్లీ తానే గెలుస్తానని ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని స్టేషన్‌గుండ్రాతిమడుగు, పోలంపల్లి తండా, బందెం కొమ్ముతండా, హరియాతండా, హరిదాస్‌తండా, బాలుతండాల్లో ఎమ్మెల్యే పర్యటన కొనసాగింది. ఈ స ందర్భంగా ఆయా గ్రామాలు, శివారు తండాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేసీఆర్ చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలే మళ్లీ బిఆర్ఎస్‌ను అధికారంలోకి



తీసుకోస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఆసరా పెన్షన్‌లు, డబుల్‌బెడ్‌రూం ఇల్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుభీమా తదితర పథకాలను ప్రజలకు వద్దకు తీసుకెళ్లి వారి సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. రానున్న రోజుల్లో డోర్నకల్‌లో మళ్లీ తానే గెలుస్తానని అన్నారు. 25లక్షలతో సిసిరోడ్డు నిర్మాణ పనులను, అదేవిధంగా 40లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కొంతమంది చేస్తున్న దుష్ప్రచారాన్ని పట్టించుకోవద్దని, సొంతపార్టీలోనే వ్యతిరేకులు ఉన్నారని అయినా తాను ఎవరికి భయపడేది లేదని పర్యటన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సరస్వతి, తహాశీల్దారు సఫియుద్దిన్, ఎంపిపి గుగులోతు పద్మావతిరవి నాయక్, బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డి, తోట లాలయ్య, గార్లపాటి వెంకట్‌రెడ్డి, భరద్వాజ్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల ఉచిత కరెంట్‌పై కాంగ్రెస్ తీరు అవివేకం

-రేవంత్ మాట్లాడిన తీరుపై సిగ్గుచేటు
-ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు రైతు ఉన్నతికి 24గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నారని దీన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు విచక్షణ రహితంగా మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనమని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని మల్యాల గ్రామ రైతువేధికలో ఏర్పాటు చేసిన నిరసన సమావేశంలో ఆయన



మాట్లాడుతూ.. రైతుల కోసం రైతుబంధు, రైతుభీమా, సాగునీరు, త్రాగునీరు తదితర అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేక ప్రశాంతంగా ఉన్నారని ఇది చూసి ఓర్వలేని కాంగ్రెస్‌పార్టీ నాయకులు గగ్గోలు పెడుతున్నారని మండిపడ్డాడు. రాబోయే ఎన్నికల్లో రైతులే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి లూనావత్ ప్రయాంక, నాయిని రంజిత్, గుండా రాజశేఖర్, తేళ్ల శ్రీనివాస్, ఆవుల వెంకన్న, జిల్లా కోఆప్షన్‌సభ్యులు మహబూబ్‌పాషా, లూనావత్ అశోక్, రాముసాయక్, తప్పెట్ల వెంకన్న, బారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

------

## కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త

గత 13రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నారని వెంటనే వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు, ఐఎఫ్‌టియు జిల్లా



నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, గుజ్జు దేవేందర్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులు అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని, రాష్ట్రంలో 60వేల మంది కార్మికులు సమ్మె చేస్తుంటే రాష్ట్రప్రభుత్వం కనీస సంప్రదింపులు కూడా చేయకపోవడం బాధాకరం అన్నారు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## మోహన్‌సింగ్ కుటుంబానికి అండగా ఉంటాం



కురవి, జూలై18, ప్రభాతవార్త

మండలంలోని లింగ్యాతండాకు చెందిన రూన్వాల్ మోహన్‌సింగ్ అనారోగ్యంతో మంగళవారం మరణించగా విషయం తెలుసుకున్న డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నెహ్రూనాయక్ మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతంరం వారి కుటుంబానికి ధైర్యం చెప్పి ఆర్థికసాయం చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఆయన వెంట నాయకులు లాలునాయక్, రాజ్‌పుత్, శ్యామల శ్రీనివాస్, ఎడ్ల వెంకన్న, హరిలాల్, జగదీష్, భద్రునాయక్, జల్‌సింగ్, దేవ్‌సింగ్, సోను, నవీన్, నెహ్రూనాయక్, తరుణ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు మల్యాలలో నిరసన సెగ



మహబూబాబాద్, జూలై18, ప్రభాతవార్త

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారంటూ మంగళవారం మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన వేల్పుల శేఖర్‌యాదవ్ ఎమ్మెల్యే సమావేశాన్ని అడ్డుకున్నాడు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడిన విడియోను తన ఫోన్‌లో ఒపెన్‌చేసి చూపిస్తూ ఆయన మాటలను బిఆర్ఎస్ నాయకులు వక్రీకరించి అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. వెంటనే అసత్య ప్రచారాలు మానుకోవాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో తిరుగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. బిఆర్ఎస్‌పార్టీ 24గంటల కరెంట్ ఇస్తామని తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు కేవలం 9గంటల కరెంట్ మాత్రమే ఇస్తున్నారని శేఖర్ యాదవ్ ఆరోపించారు. రేవంత్‌రెడ్డి అమెరికాలో విలేఖరుల సమావేశంలో మాట్లాడిన విడియోను రైతుల సమక్షంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు చూపించడంతో ఇదంతా విన్న ఎమ్మెల్యే తన ప్రసంగాన్ని ఆపి అక్కడి నుండి తన అనుచరులతో వెనుదిరిగారు. రేవంత్‌రెడ్డి గురించి అసత్య ప్రచాంాలు చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదనిశేఖర్‌యాదవ్ హెచ్చరించారు.

## బురుదమయంగా సిడిపివో కార్యాలయం ఆవరణ

మహబూబాబాద్, జూలై18, ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలో ఉన్న జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం ప్రక్కన ఉన్న సిడిపివో కార్యాలయం ఆవరణం చిన్నపాటి వర్షపు జల్లులకే బురుదమయంగా ఉంది. ఇక భారీ వర్షాలు వస్తే ఎలా ఉంటుందో చెప్పాల్సిన అవసరం లేదు. ఉదయమే కార్యాలయానికి వెళ్లే ఉద్యోగస్తులు ఎక్కడ జారిపడుతామో అని భయాందోళనతో బిక్కుబిక్కుమంటూ కార్యాయలానికి వెళ్తున్నామని అంటున్నారు. రోడ్డు సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందుల నడుమ ఉద్యోగానికి వెళ్లాల్సి వస్తుందన్నారు. జిల్లా కేంద్రంలోనే ఇలా ఉంటే మారుమూల గ్రామాల పరిస్థితి చెప్పనక్కర్లేదని వారు అంటున్నారు. కార్యాలయానికి వెళ్లాలంటే చెప్పులు చెతపట్టుకొని వెళ్లాల్సి వస్తుందని, బురదతో కార్యాలయానికి వెళ్లి కాళ్లు శుభ్రం చేసుకుందామంటే కనీసం నీటి సౌకర్యం కూడా లేదని వారు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు చోరవ తీసుకొని సమస్యను పరిష్కరించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. సమస్యను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తానని -మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్సును గెలిపిస్తే కరంట్‌తో మోసం చేస్తారు : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## 3గంటలు చాలన్న రేవంత్‌కు

## గుణపాఠం చెప్పాలి

నెల్లికుదురు,జూలై 18, ప్రభాతవార్త

రైతులకు 3గంటలు చాలన్న రేవంత్ గుణపాఠం చెప్పాలని,కాంగ్రెస్సును గెలిపిస్తే కరంట్‌తో మోసం చేస్తారని స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు కేటిఆర్ ఆదేశాల మేరకు మండలంలోని జామతండా శివారులోని చిన్ననాగారం క్లస్టర్ రైతు వేదికలో రైతు దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం రైతులకోసం భారత దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా అనేక రైతులకు ఉపయోగమైన పథకాలను ప్రవేశపెట్టి రైతు ప్రభుత్వంగా ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల గుండెల్లో నిలిచాడన్నారు.గత ప్రభుత్వాలు వ్యవసాయం దండుగా అంటే మహనీయుడు కేసిఆర్ తెలంగాణలో రైతులకు 24గంటల విద్యుత్, పంటలకు పెట్టుబడి,నాణ్యమైన కొరతలేకుండా ఎరువులు, విత్తనాలు,రైతులు పండించిన ప్రతిగింజను మద్దతుధరతో ప్రభుత్వమే కొనుగోలు చేసి వ్యవసాయాన్ని పండుగగా మార్చి రైతుల కుటుంబాల్లో ఆనందాన్ని



చూస్తున్నడన్నారు.మూడు పంటలకు నీరందించే కేసిఆర్ ప్రభుత్వానికి రైతులు అండగా నిలువాలని, 3గంటలే రైతుల వ్యవసాయానికి కరెంట్ చాలన్న కాంగ్రెస్ పార్టీకి,రేవంత్‌రెడ్డికి రైతులు గుణపాఠం చెప్పాలన్నారు.అనంతరం చిన్ననాగారం గ్రామానికి చెందిన ఎంపిటీసి గుగులోత్ లక్ష్మణ్ ఇటీవల మృతిచెందిగా ఆయన మృతికి సంతాపంగా మౌనంపాటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటీసి మేఘిపోతుల శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధు జిల్లా కోఆర్డీనేటర్ బాలాజీ నాయక్, శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్ యాదవ్,సర్పంచ్,ఎంపిటీసి ఫోరంల బానోతు భీముడు,అధ్యక్షులు బత్తిని అనీల్, మండల పార్టీ అధ్యక్షులు వరుపాటి వెంకట్‌రెడ్డి,వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, సర్పంచ్‌లు శారదహనుమనాయక్, మౌనిక శ్రీనివాస్ నాయక్,బిక్కు నాయక్, గాయపు జయపాల్‌రెడ్డి, యూత్ విభాగం మండల అధ్యక్షులు జంగవంశీ,ఎడ్ల మహేష్‌తోపాటు వివిద గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తిలో :** ఇనుగుర్తి 24గంటల విద్యుత్ బిఆర్ఎస్‌తోనే సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు.మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు కేటిఆర్ ఆదేశాల మేరకు మండలంలోని జామతండా శివారులోని చిన్ననాగారం క్లస్టర్ రైతు వేదికలో రైతు దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ..వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి రైతులు అండగా నిలువాలని,మూడు గంటలకు రైతులకు విద్యుత్ చాలన్న కాంగ్రెస్ పార్టీకి రైతులు గుణపాఠం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటీసి శ్రీనాథ్‌రెడ్డి,మార్కెట్ చైర్మెన్ నీలం సుహాసినీ దుర్గేష్,పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న,తొర్రూరు ఏఎంసి వైస్ చైర్మెన్ విజయ్,రైతు కోఆర్డీనేటర్ బానోతు మంగ్యా నాయక్,స్థానిక సర్పంచ్ దార్ల రాంమూర్తి,మామడి శోభన్,రామన్న, ఎంపిటీసి రజితశ్రీనివాస్‌లతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి కార్యకర్తలే బలం,బలగం : ఎమ్మెల్యే శంకర్



ఇనుగుర్తి,జూలై 18, ప్రభాతవార్త

పార్టీకి కార్యకర్తలే బలం,బలగం అని, పార్టీ కార్యకర్తలకు తాము ఎల్లవేళల అండగా ఉంటా మని స్థానిక ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన తమ్మడపెల్లి రవి న్యూరో సంబంధిత వ్యాధితో బాదపడ్తుండటంతో బాదితుని ఇంటికి విచ్చేసి ఆరోగ్యవివరాలను తెలుసుకుని ఆర్థికపరిస్థితిని మెరుగు పర్చేందుకు ఆర్థిక సహాయం అందచేశారు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త అభ్యర్ధి వద్దు శంకర్‌నాయకే ముద్దు

## అభివృద్ధికి మారుపేరు

## ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు, జూలై 18, ప్రభాతవార్త

అభివృద్ధికి అంటేనే స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అని,మండలంలోని మా బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామాన్ని కనివిని ఎరుగని రీతిలో అద్భుతంగా అభివృద్ధి పర్చిన అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అని బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బొల్లు మురళి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ....గతంలో ఏ పార్టీకి చెందిన పాలకులు చేయని పనులను చేసి చూపెట్టిన పట్టుదల కలిగిన ఏకైక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు.గ్రామాన్ని అభివృద్ధి చేసిన పనుల్లో మచ్చుకు కొన్ని తెలుపుతున్నామని... బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామ రైతులకు చెరువు మత్తడి అవుతల వ్యవసాయ భూములు కలవని,ఈ క్రమంలో చెరువు మత్తడిపోస్తే వ్యవసాయ పనులు చేసుకొవడానికి వెళ్ళడానికి నానా ఇబ్బందులు పడేవారన్నారు.కానీ మహనీయుడు ఎమ్మెల్యే మత్తడిపై కాజ్‌వే,బిటి రోడ్డు కోసం రూ.2కోట్ల 20లక్షలతో నిర్మాణం చేపట్టి ప్రజల చిరకాలవాంఛ తీర్చరన్నారు .రూ.25లక్షలతో అన్ని హంగులతో విశాలమైన నూతన గ్రామపంచాయతీ కార్యలయ నిర్మాణం చేపట్టారన్నారు.రూ.12లక్షలతో శ్మశాన వాటిక,రూ.75లక్షలతో గ్రామంలోని వివిద



బజార్లలో గ్రామప్రజలకు కాలికి బుదుద అంటకుండా 100% సిసిరోడ్లను నిర్మాణం, గ్రామంలోని 25మందికి డబుల్‌బెడ్ రూం ఇండ్లు,గ్రామంలోని 8మందికి దళితబంధు అందచేత,రూ.80లక్షలతో గ్రామంలో 5గురికి మూడు ఎకరాల భూమి అందచేశారన్నారు. సుమారు రూ.3కోట్ల నిధులను కేవలం బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామానికి అందించిన ఎమ్మెల్యే నిజంగా గ్రామానికి అభివృద్ధి ప్రధాతే అన్నారు.ఇవేకాకుండా గ్రామంలోని అనేక మందికి కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ ఇప్పారని, వృద్ధ,వితంతు,వికలాంగుల పెన్షన్లను నెలనెల ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీస్సులతో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మా గ్రామంపై ప్రత్యేక చొరువతో గ్రామాన్ని అన్ని విదాలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఎమ్మెల్యే మా గ్రామంపై చూపిన చొరువతో అభివృద్ధి చెందిన గ్రామంగా కలెక్టర్ గుర్తించి ప్రగతివదంలో కలెక్టర్ చేతుల మీదుగా గ్రామానికి ప్రథమ బహుమతి,దీన్‌దయాల్ ఉపాధ్యాయ అవార్డులు 8 అందుకోవడం జరిగిందన్నారు.ఇంత గొప్పవ అభివృద్ధి నాయకుడు శంకరన్న మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని,కొత్త అభ్యర్ధి వద్దు,ఎమ్మెల్యేగా శంకరన్నే ముద్దని, బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నిలిపినందున గ్రామప్రజల పక్షాన ఎమ్మెల్యేకు తోడుగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతకుంట్ల యాకన్న, ఉప సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్, వార్డు సభ్యులు కారెం ప్రశాంత్,కోఆప్షన్ సభ్యులు సింగారపు యాకయ్య, నాయకులు నోముల వెంకన్న, మోహిన "పాష,బుచ్చిరాములు,అజీమ్ పాష,ప్రవీణ్, ఉమేష్, జెల్ల పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## జైజవాన్,జైకిసాన్ కాంగ్రెస్ అశయం

### గడుపడుపకు కాంగ్రెస్‌మానిపెస్టో : డాక్టర్ మురళీనాయక్

నెల్లికుదురు,జూలై 18, ప్రభాతవార్త



దేశాన్ని కాపాడే జవాన్,దేశానికి అన్నంపెట్టె రైతన్నల సంక్షేమంతోపాటు బడుగు,బలహీన వర్గాలు,సబ్బండ జాతి ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ఆశయమని కాంగ్రెస్ పార్టీ మహబాద్ నియోజకవర్గ్ నాయకులు డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని సౌత్యతండ,బడితండా గ్రామాల్లోని ప్రజల గడుపగుడుపకు పార్టీనాయకులతో కలిసి పర్యటించి వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ మానిపెసోను వివరిస్తూ మభరోసా కల్పించారు.పార్టీని అధికారంలోకి తీసుకరావడానికి అన్ని వర్గాల ప్రజలు,యువత నడుం బిగించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతిని అందచేయనున్నట్లు యువతకు వివరించారు.ఈ కార్యక్రమంలో కాచికల్,ఎర్రబెల్లిగూడెం గ్రామపార్టీ అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి,యాకన్న పిఏసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్, నాయకులు బండారి మల్లయ్య,యూత్ మండల పార్టీ అధ్యక్షులు గోగుల అశోక్,బాస్కర్ నాయక్,వెంకటేష్,రాజేందర్,శ్రీనివాస్, వాసు, మోహన్,శ్రీను,బిక్షపతి, యుగేందర్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జీపీ కార్మికుల ధర్నా

### -మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే రాజయ్య స్పందించాలి

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 18 ప్రభాతవార్త :

తమ సమస్యలు తీర్చాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల గ్రామపంచాయతీ కార్మికులు డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు స్థానిక రైల్వేస్టేషన్ వద్ద నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నాచేశారు. ఈసందర్భంగా కార్మికుల జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు గూడూరు భాస్కర్ మాట్లాడుతూ కరోనా సమయంలో జీపీ కార్మికులను పొగిడిన సీఎం కేసీఆర్ వారి వేతనాల విషయంలో నిర్లక్ష్యం వహించడం బాధాకరమన్నారు. తాము పనిచేస్తేనే గ్రామపంచాయతీలకు అవార్డులు వచ్చాయని తమకు మాత్రం వేతనాలు పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం విచారకరమన్నారు. ఇరవైరెండు రోజులపాటు నిర్వహించిన దశాబ్ది ఉత్సవాలు పూర్తిచేయడంలో తమపాత్ర ఎంతగానో ఉందని, ప్రభుత్వం జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను తీర్చాలని కోరారు. తమ సమస్యలపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు, స్థానిక ఎమ్మెల్యే వెంటనే సనపందించి జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. ఈనెల 21వరకు ప్రభుత్వం స్పందించకుంటే జిల్లా కలెక్టరేట్ వద్ద పెద్దఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కందాలోజు రాజు కొడెపాక శ్రీనివాస్, జగన్నాథం, నాగరాజు, ఎండి.సలీం, చిరంజీవి, కాసాని పెద్దలు, రాంచందర్, రాజశేఖర్, లాజర్, రాజు, వినయ్ పాల్గొన్నారు.



# ఎస్సీల వర్గీకరణ కోసమే ఎమ్మార్పీఎస్ ఉద్యమం



**గంగారం, జూలై 18, ప్రభాతవార్త**

మాదిగలు, మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్ ఫలాలు అందాలనే లక్ష్యంతో ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించడానికే ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించిందని ఎమ్మార్పీఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జి, మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్యమాదిగ అన్నారు. గంగారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుక సందర్భంగా మంగళవారం ఆయన ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేసి మాట్లాడారు. 1994లో మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో 12 మందితో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించిందని, ఎన్నో అవమానాలు, అవరోధాలు ఎదుర్కొని ఎన్నో ప్రజా ఉద్యమాలు చేస్తూ నేడు ఎస్సీ వర్గీకరణ కొరకు జాతీయ స్థాయిలో ఉద్యమాలు చేయడం జరుగుతున్నదన్నారు. ఎమ్మార్పీఎస్ 29 సంవత్సరాలుగా ఉద్యమిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు, పాలకులు మాటల వరకే పరిమితమవుతు వస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ జరగడం లేదన్నారు. ఎమ్మార్పీఎస్ పోరాటం న్యాయబద్ధమైనదే అయినా రాజకీయ పార్టీలు తమ లబ్ది కొరకు మాదిగలు, మాదిగ ఉపకులాలను మోసం చేస్తూ ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. మాదిగ ఉపకులాల ఓటు బ్యాంకులను ఉపయోగించుకొని గద్దెనెక్కిన పాలకులు ఆ తర్వాత వర్గీకరణ అంశాన్ని పక్కన పెడుతున్నారని, మాదిగ ఉపకులాల ఆశలపై నీళ్లు చల్లుతూ పైగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని అణగదొక్కేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఎస్సీలలోని కొన్ని వర్గాలు ఎస్సీ వర్గీకరణ జరగకుండా అడ్డుకుంటున్నాయన్నారు. ఈ దశలో మాదిగలు, మాదిగ ఉపకులాలన్నీ ఏకమై ఎస్సీ రిజర్వేషన్ దిశగా మందకృష్ణమాదిగ ఆద్వర్యంలో రేపటి తరాల కోసం మరో ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో మాదిగలు, ఉపకులాల ఓటు బ్యాంకు చేజారిపోకుండా మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో మహాజన సోషలిస్టు పార్టీని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఈసం రమసురేష్, బూర్క వెంకటయ్య, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి బూర్క యాదగిరి, గంగారం సర్పంచ్ చింత బక్కయ్య, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, మండల ఇంచార్జి మిడతపెల్లి యాకయ్య, బాల్య శంకర్, విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు శెలగోల వెంకన్న, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

గంగారం మండల కార్యవర్గ ఎన్నిక....

ఎమా ర్పీఎస్ గంగారం మండల కమిటి కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దార చిరంజీవి, టౌన్ అధ్యక్షుడిగా పెరిక ప్రసాద్ప్రధాన కార్యదర్శిగా మెంతిని సురేష్, అధికార ప్రతినిధిగా దార వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా దార మహేందర్, కోషాధికారిగా పెరిక లాలయ్య, జన్ను యాకయ్యలు ఎన్నికయ్యారు. అదేవిధంగా మహిళా అధ్యక్షురాలిగా పెరిక రజిని, అధికార ప్రతినిధిగా రాణి, ప్రధాన కార్యదర్శిగా శారద, చింత సువర్ణ, దార దివ్య, స ్వప్నలను ఎన్నుకున్నట్లు పీరయ్యమాదిగ ప్రకటించారు.

# పొంగులేటిని కలిసిన బుడిగె సతీష్



**గూడూరు, జూలై 18, ప్రభాతవార్త**

టిపిసిసి ప్రచార కమిటి కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మండలానికి చెందిన యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ప్రచార కమిటి కో చైర్మన్‌గా నియామకమైన తర్వాత తొలిసారిగా గాంధీభవన్‌కు విచ్చేసిన శ్రీనివాస్‌రెడ్డిని కలిసి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీలో శ్రీనివాస్‌రెడ్డి చేరికతో ఉమ్మడి ఖమ్మ జిల్లాతో పాటు తెలంగాణా రాష్ట్రంలో పార్టీ గ్రాఫ్ పెరిగిందన్నారు. రైతు సంక్షేమమే ఎజెండాగా ముందుకొస్తున్న కాంగ్రెస్‌పార్టీ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## ఎస్ఐని కలిసిన నాయకులు

**గంగారం, జూలై 18, ప్రభాతవార్త**

గంగారం ఎస్ఐగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన దిలీప్‌ను బిఆర్ఎస్ నాయకులు, ఆదివాసీ ఉదో ్యగ సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వేరువేరుగా శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు సువర్ణపాక పాపారావు, ముడిగ రాంచందర్, కల్తి ఆనందరావు, చుంచ మహేందర్, మద్దెల సారయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, కార్యదర్శి ఇస్లావత్ బాలకృష్ణ, నాయకులు గొగ్గెల లక్ష్మయ్య, అశోక్, వెంకన్న పాల్గొన్నారు.

## అత్యాచారం, హత్య నిందితునికి జైలుశిక్ష

**కేసముద్రం, జూలై 18, ప్రభాతవార్త**

మండలంలోని కాట్రపెల్లి గ్రామానికి చెందిన మాదవపెద్ది విజయపై అత్యాచారం జరిపి హత్య చేసిన నిందితుడికి మహబూబాబాద్ జిల్లా కోర్టు జీవిత ఖైదు, రూ.18వేలు జరిమాన విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించింది. ఎస్ఐ తిరుపతి తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కాట్రపల్లి గ్రామానికి చెందిన విజయ కేసముద్రంలోని ఉప్పరపల్లి రోడ్డులోని ఓ అద్దె ఇంట్లో నివాసముంటుండగా 2011 ఆగస్టు 9న రాత్రి సమయంలో కరీంనగర్ జిల్లా కాటారం మండలం చెర్లపల్లి గ్రామానికి చెందిన చల్ల మహేష్ ఆమె ఇంట్లోకి చొరబడి ఆమెపై అత్యాచారం జరిపి హత్య చేసాడని, ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలు ఎత్తుకువెళ్లాడని తెలిపారు. ఈ సంఘటనపై మృతురాలి అన్న కొంకాల వెంకట్‌రెడ్డి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారని తెలిపారు. ఇట్టి కేసులో చార్జిషీట్ ఫైల్ చేయగా కోర్డు డ్యూటీ ఆఫీసర్ ఎన్,అశోక్‌రెడ్డి, కానిస్టేబుల్ బి.రవీందర్, హెచ్‌సి దేవాలు 23 మంది సాక్షులను కోర్టులో హాజరు పరిచారని, పిపి సిహెచ్ వెంకటేశ్వర్లు బాధితుల తరపున వాదించారని, వాదనలు విన్న మహబూబాబాద్ ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి పి.చంద్రశేఖరప్రసాద్ నిందితుడు చల్ల మహేష్ నేరం రుజువు కావడంతో అతనికి జీవిత ఖైదుతో పాటు రూ.18వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## డిఎస్పీని కలిసిన లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

**కేసముద్రం, జూలై 18, ప్రభాతవార్త**

మహబూబాబాద్ డిఎస్పీగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన సత్యనారాయణను కేసముద్రం లయన్స్‌క్లబ్‌శాఖ ప్రతినిదులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. గతంలో ఇదే ప్రాంతంలో ఎస్ఐగా విధులు నిర్వహించి వెళ్లి పదోన్నతి పొంది మళ్లీ డిఎస్పీగా మహబూబాబాద్‌కే రావడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. డిఎస్పీని కలిసిన వారిలో లయన్ ్సక్లబ్ ప్రతినిధులు డాక్టర్ చంద్రశేఖర్, యర్ణం శ్రీరాములు, మడిపెద్ది వెంకటేష్, నల్లా కిరణ్‌కుమార్‌లు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం

**కేసముద్రం, జూలై 18, ప్రభాతవార్త**

ఇనుగుర్తి మండలంలోని బిసి కాలనీకి చెందిన కొమ్ము యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆర్థికసాయంగా పంపించిన రూ.5వేలను మంగళవారం వారికి అందజేసినట్లు బిఆర్ఎస్ నాయకుడు నీలం దుర్గేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, ఇనుగుర్తి ఉపసర్పంచ్ దేవేందర్, లింగాల శ్రీనివాస్, సొప్పరి శ్రీనివాస్, మాలి వెంకన్న, భిక్షం, నర్సయ్య పాల్గొన్నట్లు తెలిపారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి




**గూడూరు, జూలై 18, ప్రభాతవార్త**

విద్యా రంగ సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి (యుఎస్‌పిసి) మండల నాయకులు డిమాండ్ చేసారు. ఈమేరకు గూడూరులో మంగళవారం ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ఎన్ఇపి, సిపిఎస్‌లను వెంటనే రద్దు చేయాలని, పిఆర్‌సి కమీషన్‌ను నియమించాలని, ఈ జూలై మాసం నుండే ఐఆర్ ప్రకటించాలని, కెజిబివి, గురుకులాల టీచర్లను రెగ్యులర్ చేయాలని, ఐటి మినహాయింపు పరిమితిని పెంచాలని, ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, బది లీలు పదోన్న త ు ల ు నిర్వహించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో యుఎస్‌పిసి నాయకులు బత్తుల శ్రీనివాస్, గజ్జి మల్లేష్, సోమ రవి, తేజావత్ రవీందర్, ఇస్లావత్ చంద, మల్లయ్య, పాపయ్య, సులోచన, భద్రాసింగ్, యాకలక్ష్మి పాల్గొన్నారు.




## టేకులతండాలో సీత్లా భవాని వేడుక



**గూడూరు, జూలై 18, ప్రభాతవార్త**

మండలంలోని పొనుగోడు శివారు టేకులతండాలో లంబాడ గిరిజన కుటుంబాల వారు మంగళవారం సీత్లా భవాని వేడుకలను నిర్వహించారు. వర్షంలో తడుస్తూ కూడా దేవతలకు పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. దాదాపు అన్ని గిరిజన తండాల్లో వారం రోజుల క్రితమే సీత్లా భవాని వేడుకలు నిర్వహించగా తండావాసులు తీర్థయాత్రలకు వెళ్లి రావడం వల్ల మంగళవారం ఈ వేడుకను జరుపుకున్నారు. ఇళ్లల్లో దేవతలకు తయారు చేసిన నైవేద్యాలను సాంప్రదాయ రీతిలో తలలపై ధరించి పాటలు పాడుకుంటూ వేడుక జరిపే ప్రాంతానికి డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లారు. అక్కడ దేవతలకు మొకు ్కకొని నైవేద్యాన్ని సమర్పించారు. తమ తండాలో పాడి పంటలకు లోటు లేకుండా, పశు సంపదకు ఏ ఆపద రాకుండా చూడాలని దేవతలను వేడుకున్నారు.

## మట్టెవాడకు ఆర్టీసి సేవలు ప్రారంభం



**గూడూరు, జూలై 18, ప్రభాతవార్త**

మండలంలోని అటవీ ప్రాంతంలో ఉన్న మట్టెవాడ గిరిజన గ్రామానికి ఆర్టీసి బస్సు సేవలను మంగళవారం నుండి ప్రారంభించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గ్రామంలో నిర్వహించిన గిరిజన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఎంపి కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, కలెక్టర్ శశాంకలకు తమ గ్రామానికి బసు ్స సౌకర్యం కలి ్పంచాలంటూ గ్రామస్తులు వినతిపత్రం అందజేసిన విశయం తెలిసిందే. ప్రజాప్రతినిధుల సూచన మేరకు జిల్లా కలెక్టర్ బస్సు సౌకర్యం కల్పిస్తామంటూ అదే వేదిక నుండి ప్రకటించిన విశయం కూడా తెలిసిందే. ఈ క్రమంలో మహబూబాబాద్ ఆర్టీసి డిపో నుండి మట్టెవాడకు బసు ్స సౌకర్యాన్ని డిపో మేనేజర్ జలగం విజయ్ మంగళవారం అదే గ్రామం నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టెవాడ పరిసర ప్రాంత వాసులు ఆర్టీసి బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మట్టెవాడ నుండి గూడూరుకు రూ.20, మహబూబాబాద్‌కు రూ.30లు చార్జీలుగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లుతో పాటు పలువురు ఆ గ్రామస్తులు పాల్గొన్నారు. తొలిసారిగా తమ గ్రామానికి ఆర్టీసి బస్సు రావడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.

# ఏకదాటి వర్షంతో రైతుల్లో వెల్లివిరిసిన ఆనందం

### ఇన్ని రోజులు కుంటలు, చెరువుల్లో నీరులేని వైనం

### నెల ముందు నాట్లు వేయాలనుకుంటే నెల ఆలస్యం

### వర్షాభావ పరిస్థితితో అన్నదాతల తీవ్ర ఆందోళన



**ములుగు, జూలై 18, ప్రభాతవార్త :**
వర్షాకాలం ప్రారంభమై నెలరోజులు దాటినా కానరాని వర్షాలతో తల్లడిల్లినా అన్నదాతలు ఎట్టకేలకు రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి రైతులు గతంలో కంటే నెల రోజుల ముందుగానే వరినార్లు పోసి ముందస్తు సాగుచేయాలని పేర్కొంది. దీనితో ప్రతి ఏటా రైతులు ఆలస్యంగా వరినార్లు పోసి నాట్లు వేయడం వలన అకాల వర్షాలతో పంటలు నష్టపోతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులు జూన్ నెలలో వరినార్లు పోసి జూలై మొదటి వారంలో వరినాట్లు వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ దిశగా అధికారులను రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ క్రమంలో రైతులంగా ప్రభుత్వం సూచన సరైందేనని ముందస్తు వరినాట్లు వేయాలనే లక్ష్యంతో ఉండగా వర్షాల కారణంగా మరింత ఆలస్యమైంది. వర్షాకాలం ప్రారంభమై దాదాపు నెలరోజులు దాటినా ఇంత వరకు వర్షాల జాడ కానరాలేదు. మొదట్లో కురిసిన ఓ మోస్తరు వర్షానికి పత్తి సాగు చేసుకునే రైతులు దుక్కులు సిద్ధం చేసుకున్నారు. కొ ంతమంది రైతులు పత్తి విత్తనాలు నాటినప్పటి నుండి వర్షాలు రాక పెట్టిన విత్తనాలు మొలకెత్తక తీవ్రంగా నష్టపోయారు. వరిసాగు చేసే రైతులు పొడి దుక్కులు కూడా దున్నుకోలేదు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వరి విత్తనాలు నానాపోసి మండెకట్టి నార్లు అలుకుతున్నారు. అయితే మోటర్ల కింద ముందస్తుగా నార్లు పోసుకున్న రైతులు మాత్రం కొంత మంది ఇప్పుడిప్పుడే నాట్లు వేస్తున్నారు. నూటికి 90 శాతం వరినాట్లు పోయడంలో, వరినాట్లు వేయడంలో వెనుకబడ్డారు. చాలా మంది రైతులు ముందుస్తు సాగుకు సిద్ధమై విత్తనాల దుకాణాల నుండి వరి విత ్నాలను, పత్తి విత్తనాలను కొనుగోలు చేసి సిద్ధం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో వర్షాలు కురువక రైతులు వర్షాల కోసం ఎదురుచూడని రోజు లేదు. ఎట్టకేలకు సోమవారం రాత్రి నుండి కురిసే ఓ మోస్తరు వర్షంతో రైతుల్లో ఆనందం వెల్లివెరిసింది.

# మా పాఠశాల హెచ్ఎం మాకే కావాలి

### రోడ్డెక్కిన పొనుగోడు విద్యార్థులు

### పేరెంట్స్‌తో మాట్లాడిన ఎస్ఐ, కాంప్లెక్స్ హెచ్ఎం

### డొనేషన్ల వసూళ్లపై ఫిర్యాదు

**గూడూరు, జూలై 18, ప్రభాతవార్త**
మా హెచ్ఎం మా పాఠశాలలోనే ఉండాలని, ఆయనను పంపించే ప్రయత్నం చేయవద్దని, పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని పొనుగోడు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మంగళవారం రోడ్డెక్కారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి పాఠశాల సమీపంలో రోడ్డుపై ధర్నా నిర్వహించారు. గూడూరులోని మండల విద్యావనరుల కేంద్రానికి వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. సుమారు గంటపాటు విద్యార్థులు రోడ్డుపై ధార్న నిర్వహించగా విశయం తెలుసుకున్న ఎస్ఐ రాణాప్రతాప్ హుటాహుటిన అక్కడికి చేరుకొని విద్యార్థులతో, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. చెప్పదలచుకున్న విశయాన్ని పాఠశాల వద్దకు వచ్చి చెప్పాలని కోరడంతో రోడ్డుపై నుండి విద్యార్థులు, పేరెంట్స్ పాఠశాల ప్రాంగణంలోకి చేరుకున్నారు. పాఠశాల ఎస్ఎంసి చైర్మన్‌తో పాటు మరి కొంతమంది పాఠశాల హెచ్ఎంను ఇక ్కడి నుండి పంపించేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ఇందుకొరకు తమ చేత బలవంతంగా లెటర్ రాయించుకొని అధికారులకు పంపించారని విద్యార్థులు ఆరోపించారు. 1 నుండి 10వ తరగతి వరకు ఉన్న పాఠశాలలో ఇద్దరు మాత్రమే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉన్నారని, వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేసారు. తమకు స్పష్టమైన హామీ అధికారుల నుండి వచ్ే్చంతవరకు తమ ఆందోళన విరమించబోమని చెప్పడంతో ఎస్ఐ రాణాప్రతాప్‌తో పాటు హెచ్ఎం పూల్‌సింగ్‌లు విద్యార్థులకు నచ్చజెప్పారు. ఈలోగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గూడూరు నుండి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కాంతారావు పాఠశాలకు చేరుకున్నారు. అక్కడ ఎస్ఐతో కలిసి పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. పాఠశాల అభివృద్ధి పేరుతో అడ్మిషన్ల సందర్భంగా విద్యార్థుల నుండి రూ.6 వేల నుండి రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో డొనేషన్లు వసూలు చేయడం నిబంధనలకు విరుద్దమని తెలిసి కూడా ఈ తంతు కొనసాగిస్తున ్న క్రమంలో ఈ ప్రాంత పేద విద్యార్థులు పాఠశాలలో చేరలేని పరిస్థితి నెలకొని ఉందని పేరెంట్ ్స ఆరోపించారు. ఎస్ఎంసి చైర్మన్ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని, ఎవరైనా డొనేషన్ల వసూలు గురించి అడిగితే టిసిలు ఇచ్చి పంపిస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. డొనేషన్ల పేరుతో వసూలైన డబ్బుల వివరాలు పేరెంట్ ్సకు చెప్పడం లేదన్నారు. సక్రమంగా విధులు నిర్వహిస్తున్న పాఠశాల హెచ్ఎం పూల్‌సింగ్‌పై లేనిపోని ఆరోపణలు మోపి అతనిని పాఠశాల నుండి పంపించే ప్రయత్నాలు చేస్తున్నారని, విద్యార్థులతో బలవంతంగా లేఖలు రాయించి అధికారులకు పంపించారని, తాము దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. పొనుగోడు పాఠశాలలో జరుగుతున్న వ్యవహారంపై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ఈమేరకు అటు విద్యార్థులు, ఇటు పేరెంట్స్ వేరువేరుగా ఎస్ఐకి వినతిపత్రాలు అందజేసారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం కాంతారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల కొరకు డబ్బులు తీసుకోవడం చట్ట విరుద్ధమని, పాఠశాలకు వచ్చే పేరెంట్ ్స పట్ల బెదిరింపు దోరణి ప్రదర్శించడం కూడా సరైంది కాదని అన్నారు. ఉపాధ్యాయులు, పేరెంట్స్ సమన్వయంతో నడుస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాల్సి న అవసరం ఉంటుందన్నారు. అదేవిధంగా పాఠశాల అవసరాల ధృష్ట్యా ఐదుగురు ఉపాధ్యాయులను డిపు ్యటేషన్‌పై పాఠశాలకు కేటాయించడం జరిగిందని, బుధవారం నుండి వారు పాఠశాలకు వస్తారని తెలిపారు. ప్రస్తుత హెచ్ఎంను పాఠశాల నుండి పంపించేందుకు అధికారులు చర్యలు తీసుకంటున్నారన్న దానిలో వాస్తవం లేదని, ఈ హెచ్ఎం ఇక్కడే ఉంటారని కాంతారావు పేరెంట్స్‌కు స్పష్ ్టం చేసారు. ఇదిలా ఉండగా విద్యార్థులు, పేరెంట ్స చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో వీటన్నింటిపై విచారణ జరిపి వారం రోజుల్లో మరోమారు పేరెంట్ ్సతో మీటింగ్ ఏర్పాటు చేస్తామని, అంత వరకు ఎలాంటి గొడవలకు అవకాశం ఇవ్వద్దని ఎస్ఐ రాణాప్రతాప్ కోరిన మేరకు అందుకు పేరెంట్ ్స సమ్మతించడంతో సమావేశాన్ని ముగించారు. అనంతరం ఎస్ఐ, కాంప్లెక్స్ హెచ్ఎం తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. చదువుపై ధృష్టి సారించాలని, ఆందోళనల పేరుతో రోడ్లపైకి ఎక్కవద్దని సూచించారు.





# దేశాన్ని, రాష్ట్రాన్ని నాశనం చేసిందే కాంగ్రెస్..!

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**పాలకుర్తి, జూలై 18 ప్రభాతవార్త :**
దేశాన్ని, రాష్ట్రాన్ని నాశనం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని, రైతాంగాన్ని ఆగం చేసిందే ఆ పార్టీ దుష్టపాలన అని వారి పాలనలో సాగునీరు కాదుకదా కనీసం తాగేందుకు కూడా నీళ్ల లేని దుస్థితి అని, కరెంటు కష్టాలు అన్నీ ఇన్నీ కావు అని వారిపాలనలో అంతా అంధకార బందురమేనని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రైతులకు ఉచిత కరెంట్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ మండలకేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో నిర్వహించిన రైతుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ పాలన అంతా అంధకార బందురం అని, ఆగమ్యగోచరం, కాంగ్రెస్ పాలనలో రైతులే కాదు దేశం, రాష్ట్రమే సర్వ నాశనం అయ్యిందని, అభివృద్ధిలో వెనుకబడిందని, నాడురైతులు కరెంటు పరిస్థితి అత్యంత దారుణంగా మారిందని, ఒకవిజన్ లేకుండా సాగిన ఆ పాలన వల్లే ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. మూడుపంటల బీఆర్ఎస్ కావాలా.. మూడుగంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా ప్రజలు ప్రత్యేకించి రైతులు తేల్చుకోవాల్సి న సమయం వచ్చిందన్నారు. కేవలం మూడుగంటల కరెంటు చాలని, రైతులను అవమాన పరిచిన రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్‌పార్టీని రైతులు నిలదీయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఓటింగ్ నమోదు శాతాన్ని పెంచాలి

**మహబూబాబాద్, జూలై18, ప్రభాతవార్త**



గ్రామాలలో, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టి ఓటింగ్ నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో సహాయ కలెక్టర్ పింకేష్‌కుమార్, అదనపు కలెక్టర్ డేవిడ్, ఈ.ఆర్.ఓలతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటరు నమోదుకు సంబందించి బిఎల్ఓ యాప్‌ను ఎ విధంగా ఉపయోగించాలి, ఓటరు ధరఖాస్తులో వివిధ ఫారాలను నింపే క్రమంలో కరెక్షన్ సమయంలో బి.ఎల్.ఒలకు వచ్చే సందేహాలను నివృత్తి చేసేందుకు ఈఆర్ఓలకు, ఏ.ఈ.ఆర్.ఓలకు శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని బూత్‌లెవల్ అధికారులు మండలస్థాయిలో ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఓటరు నమోదుశాతాన్ని పెంచేందుకు తప్పులు దొర్లకుండా చూసుకొని వెరిఫై చెయుటలో బిఎల్ఒలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. చనిపోయిన ఓటర్లను తొలగించేటప్పుడు డేత్‌సర్టిఫికెట్ లేనిపక్షంలో కుటుంబ సభ్యుల స్టేట్‌మెంట్ నమోదు చేయాలన్నారు. బ్రాండ్ అంబాసిడర్లతో ఓటరు నమోదుశాతాన్ని పెంచేందుకు మండల, గ్రామస్థాయిలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో ఎల్.రమేష్, నోడల్ అధికారులు, తహశీల్దార్లు, డిస్ట్రిక్‌లెవల్ మాస్టర్ ట్రైనర్స్, అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

# ఉన్న గుడిసె కూలింది అధుకోండి

### ఆశ్రయం కోల్పోయిన బాధితురాలు

**ఎల్కతుర్తి జూలై18 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని వీరనారయణ పూర్ గ్రామానికి చెందిన మొలుగూరి నిర్మల భర్త నర్సయ్య అతి పేదరికంలో ఉన్నప్పటికీ ఇల్లుకూలి పోగా ప్రభుత్వ అదికారులు ప్రబాప్రతినిధులు ఆదుకోవాలని కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన నిర్మల ఇళ్లు గత రిండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇల్లు కూలి పోయిందని నేను దిక్కు లేని స్థితిలో ఉన్నామని అధికారులు ఆదుకోవాలని ఈ సంధర్బంగా వారు అన్నారు.

